# నేడు సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ పర్యటన



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ టెక్ సెల్ వింగ్‌ను ప్రారంభించనున్నారు. ఉదయం 10.30 గంటలకు తెలంగాణ భవన్ పార్టీలో చేరికల కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11 గంటలకు వేములవాడ పట్టణంలో నిర్వహించనున్న యువ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొంటారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నిర్వహించే యువ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొంటారు.


కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 6, నవంబర్ 2023 16 పేజీలు


## అట్టుడికిపోతున్న సరిహద్దులు..

# తెలంగాణలోకి మావోలు..?

### ప్రత్యేక సమావేశమైన పోలీస్ ఉన్నతాధికారులు



2 లో..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో కొద్ది రోజుల్లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చత్తీస్‌ఘడ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో కొద్ది రోజులుగా యుద్ధ వాతవారణం నెలకొంది. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాలలో ఏకకాలంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండడంతో ఇరు రాష్ట్రాల పోలీస్ స్పెషల్ పార్టీ బలగాలు రెండు రాష్ట్రాల సరిహద్దులలో హై అలర్ట్ ప్రకటించారు.



2 లో..

### ఓట్ల కోసం జెండాలు మార్చే వారికి

# గుణపాఠం చెప్పండి

**బీజేపీ అధికారంలోకి వస్తే కరీంనగర్ రూపురేఖలు మారుస్తా**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు యావత్ తెలంగాణ భవిష్యత్తును నిర్దేశించబోతున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఓట్ల కోసం కరీంనగర్ ఆత్మగౌరవాన్ని దారుస్సలాంకు తాకట్టుపెట్టిన బీఆర్ఎస్ కావాలా? కేసీఆర్ దుర్మార్గపు పాలనపై పోరాడుతూ కరీంనగర్ ఆత్మగౌరవాన్ని దేశానికి చాటిచెప్పిన బీజేపీ అభ్యర్థి కావాలా? ఆలోచించి ఓటేయాలని కోరారు. ప్రజల బతుకులు మారాలని, పేదల రాజ్యం రావాలని కంటి మీద కునుకు లేకుండా పోరాటం చేస్తున్న మీ బిడ్డకు అండగా ఉండాలని కోరారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే పేదల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, కరీంనగర్ రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- దేశ చరిత్రలో ఎక్కడ లేనివిధంగా దివ్యాంగులకు పించన్లు
- దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి గంగుల



16 లో..

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: పేద ప్రజలు సంతోషంగా ఉండాలని దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పించన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణానని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం పద్మనాయక కళ్యాణమంపడంలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

### ఆకస్మికంగా తనిఖీ చేపట్టిన

# ఎన్నికల పరిశీలకులు



16లో...

# ఓట్ల కోసం జెండాలు మార్చే వారికి గుణపాఠం చెప్పండి





ప్రజల బతుకులు మారాలని, పేదల రాజ్యం రావాలని కంటి మీద కునుకు లేకుండా పోరాటం చేస్తున్న మీ బిడ్డకు అండగా ఉండాలని కోరారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే పేదల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, కరీంనగర్ రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం కరీంనగర్ సప్తగిరి కాలనీలోని మాచర్ల ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీజేపీ కరీంనగర్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కరీంనగర్ ప్రజల ఆత్మగౌరవం ప్రమాదంలో పడిందన్నారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ జెండాను వీడి పచ్చ జెండా ఎత్తుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే దారుస్సలాంపోయి కరీంనగర్ ప్రజల ఆత్మగౌరవాన్ని ఒవైసీకి తాకట్టు పెట్టిండనీ ఆరోపించారు. పొరపాటున మళ్లీ ఆయనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కార్పొరేషన్ ఎన్నికలోన కరీంనగర్ మున్సిపాల్ కార్పొరేషన్‌పై ఎంఐఎం జెండాను ఎగరేసే ప్రమాదం ఉందన్నారు. అదే జరిగితే కరీంనగర్ ప్రజలు నుదుటన బొట్టుపెట్టుకుని, చేతికి కంకణం కట్టుకుని తిరిగే అవకాశం కూడా ఉండదన్నారు. నేను ఓడినా, గెలిచినా కాషాయ జెండాను వదల్లేదని, మీరిచ్చిన ధైర్యం, అండతో కాషాయ జెండాను ముద్దాడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం, పేదల కోసం పోరాడుతున్నని స్పష్టం చేశారు. తెలంగాణ ఎంఐఎంను లేకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న అన్నారు. కరీంగన్ ఆత్మగౌరవాన్ని ఒవైసీకి తాకట్టుపెట్టిన నేతలకు బుద్ధి చెప్పాలని కోరారు. బీజేపీ అభ్యర్థి పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నగరంలోని 11, 32 డివిజన్లకు చెందిన వేణు, విజయ్, సాయి చరణ్, రామ్మోహన్, రాకేశ్, రాజేశ్, ఫయాజ్, మల్లేశం, నర్సయ్య, రమేశ్, మందసాయి చరణ్, సాయి, చింటూ, సన్నీ చరణ్ సహా భారీ ఎత్తున యువకులు బీజేపీలో చేరినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు బండి సంజయ్ నగరంలోని శుభమంగళ్ గార్డెన్స్‌లో ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాల ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈనెల 7న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే బీసీల ఆత్మగౌరవ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ వస్తున్న నేపదనంయలో జన సమీకరణ, సభ ఏర్పాట్లపై చర్చించారు. మూడు జిల్లాల నుండి భారీ ఎత్తున ప్రజలను సమీకరించాలని, ముఖ్యంగా బీసీలు భారీ సంఖ్యలో వచ్చేలా ఏర్పాట్లు చేయాలని కోరారు.



# అట్టుడికిపోతున్న సరిహద్దులు.. తెలంగాణలోకి మావోలు..?

మొదటి పేజి తురువాయి..

పోలీస్ బలగాలు ఒకవైపు మావోయిస్టుల కట్టడి కోసం సరిహద్దు అటవి ప్రాంతాలలో ముమ్మరంగా కుంబింగ్ చర్యలు జరుగుతున్న దండకారణ్య అటవి ప్రాంతంలో మావోయిస్టులు అడవ దడవ దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో పోలీసు బలగాలు ఎప్పటికప్పుడు అప్రమత్తత చర్యలపై అప్డేడ్ అవుతున్న నేపథ్యంలో నక్సల్స్ ఒకటి రెండు బలగాలు తెలంగాణలో ప్రవేశించినట్లు తెలుస్తుంది... ? ఇటీవల చత్తీస్‌ఘడ్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు వ్యూహాత్మకంగా పోలీస్ బలగాలకు చిక్కకుండా బిజెపి నాయకులే లక్ష్యంగా దాడులు చేస్తూ ఇప్పటి వరకు ఇద్దరు బిజెపి నేతలను కాల్చి చంపినట్లు పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్నికల సమీపిస్తున్న ఈ తరుణంలో మావోయిస్టులు బిజెపి పార్టీ టార్గెట్ నేతలపై దాడులు చేయడానికి వ్యూహరచన చేసినట్లు పోలీస్ ఉన్నతాధికారులకు పక్క సమాచారం ఉంది. దీనితో వారి పట్ల ఉన్నత స్పెషల్ పార్టీ బలగాలు డేఘా కళ్లతో నిఘా వేస్తూ ముందుకు సాగుతున్నారు.

**తెలంగాణ రాష్టంలో...** తెలంగాణ రాష్ట్రంలోని దండకారణ్య అటవి ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న ప్రాణహిత నది పరివాహక ప్రాంతాలలో స్పెషల్ పోలీస్ పార్టీ బలగాలు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం మావోయిస్టు నక్సల్స్ ఒకటి రెండు బలగాలు తెలంగాణలోకి అడుగు పెట్టినట్లు..? ఇంటలిజన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. మరికొన్ని దారుల్లో తెలంగాణలోకి వచ్చేందుకు నక్సల్స్ దళాలు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారులకు పక్కా సమాచారం ఉంది. ఆ పరివాహక ప్రాంతాలలో పోలీసులు మావోయిస్టు కొరియర్లతో పాటు సానుభూతి పరులను అదుపులోకి తీసుకుని సమాచారం రాబడుతున్నట్లు తెలుస్తుంది. మరికొన్ని చోట్ల మాజీ నక్సల్స్‌కు స్పెషల్ కౌన్సిలింగ్‌లు ఇస్తున్నట్లు తెలుస్తుంది. కొద్ది రోజులు క్రితం కొమురభీం అసిఫాబాద్ జిల్లా నుండి భద్రాద్రి కొత్త గూడెం చర్ల ప్రాంతాల వరకు పోలీస్ బలగాలు కుంబింగ్ అపరేషన్లు, గ్రామాలలో కార్టన్ సర్చ్‌లు ఇప్పటికి నిర్వహిస్తున్నారు. దీనితో సరిహద్దు ప్రాంతాలలో మావోయిస్టు చర్యలకు పోలీసులు కట్టడి చేయాలని ఆ ప్రాంతంలో స్పెషల్ పార్టీ బలగాలకు ఆధేశాలు జారీ చేసినట్లు తెలిసింది. మావోయిస్టుల విషయంలో ఎన్నికల సందర్భంగా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవల్సిందేనని భావించిన పోలీస్ అధికారులు స్పెషల్ అపరేషన్లు కొనసాగిస్తున్నారు. ఇటీవల తాజాగా తెలంగాణ గ్రేహండ్స్ అడిషనల్ డిజిపి విజయ్‌కుమార్ సరిహద్దు ప్రాంతాల్లోని పోలీస్ అధికారులతో ఆయా జిల్లాల కమీషనరేట్ల వారిగా రామగుండం కమీషనరేట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఎన్నికల సందర్భంగా ఉత్తర తెలంగాణ జిల్లాలలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులకు సూచనలు ఇచ్చినట్లు తెలిసింది. మావోయిస్టులు దండకారణ్య ప్రాంతంలో కలుపుకున్న మహారాష్ట్రలోని గడిచిరోలి జిల్లా ఇ ంద్రావతి నది పరివాహక ప్రాంతంలో షెల్టర్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ పోలీస్ అధికారులు అంచనాలు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు మారు వేశంలోనైన ఇంద్రావతి పరివాహక ప్రాంతం నుండి ప్రాణహిత పరివాహక ప్రాంతంలోకి చేరుకునే అవకాశాలు ఉన్నాయని పోలీస్ అధికారులు అభిప్రాయపడినట్లు తెలుస్తుంది. తెలంగాణలో ఎన్నికల సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు డేఘా కళ్లలో నిఘా వేసినప్పటికి ఈ ఎన్నికలలో అధికార బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీల టార్గెట్ నాయకులపైన మావోయిస్టులు ఎక్కడైన దుశ్చర్యలకు పాల్పడడానికి అవకాశం ఉందని పోలీసు వర్గాలు భావిస్తున్నాయి.






# ఈ ఎన్నికల్లో పద్మశాలీ పక్షాన బరిలో ఉంటాం : పద్మశాలీ సంఘం

కోరుట్ల, ప్రభాతవార్త




ఈ శాసన సభ ఎన్నికల్లో పద్మశాలీ సంఘం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థులుగా బరిలో ఉంటామని పద్మశాలీ సంఘ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు సాంబారి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని బిలాల్‌పురలోని రుద్ర శ్రీనివాస్ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ పద్మశాలీ మండల, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీ అభ్యర్థిని ఎమె ్మల్యే ఎన్నికల్లో అభ్యర్థిగా నిలబడాలని పద్మశాలీ సమాజం, అన్ని మండల, గ్రామ కమిటీలు తీర్మాణించారన్నారు. కోరుట్ల నుండి రుద్ర శ్రీనివాస్, మెట్‌పల్లి నుండి సాంబారి ప్రభాకర్‌లు ఈ ఎన్నికల్లో నామినేషన్ వేయనున్నామని, ఉపసంహకరణ సమయం వరకు ఒక అభ్యర్థిని ఎంపిక చేస్తామన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న పద్మశాలీలంతా పద్మశాలీ అభ్యర్థి పక్షాన నిలిచి ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేయాలన్నారు. నియోజకవర్గంలో ఏ పార్టీ పక్షాన పద్మశాలీలు ఉంటే ఆ పార్టీ విజయం సాధించిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల అధిష్టానానికి తమకు టిక్కెట్ కేటాయించాలని కోరినప్పటికీ ఏ పార్టీ పట్టించుకోలేదన్నారు. ఈ ఎన్నికల్లో పద్మశాలీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం మధు, గుంటుక చంద్రప్రకాశ్, ఎంబేరి నాగభూషణం, గుడ్ల మనోహర్, చాప కిశోర్, ముల్క ప్రసాద్, రాజశేఖర్, లక్ష్మీనారాయణ, తిరుపతి, గంగాధర్, గణేష్, సురేష్, రవీందర్, భూమేశ్వర్, జ్ఞానేశ్వర్, శంకర్, గంగాప్రసాద , వెంకటరమణ, గంగాధర్, రాజ్‌కుమార్, గణేష్, ఈశ్వర్, రాజు, గోపిలతో పాటూ పెద్ద సంఖ్యలో పద్మశాలీ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మూడోసారి ముఖ్యమంత్రిగా
# కేసీఆర్‌ను చేయడమే లక్ష్యం

కథలాపూర్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి అన్నారు. మండలంలోని దుంపేట్ గ్రామంలో వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును గెలుపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని గుడేటి సంఘం-2, శివకంత మాల సంఘం సభ్యులను కలిసి రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన అభివృద్ధి, చేపట్టబోయే అభివృద్ధిని వివరించారు. మండల కేంద్రంలోని యాదవ కుల సంఘ సభ్యులను కలిసి సంఘానికి అండగా ఉంటామని తెలపడంతో యాదవ సంఘ సభ్యులు సానుకూలంగా స్పందించి అండగా ఉంటామని హామిఇచ్చారు. అనంతరం పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరగా వారి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీచైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, మాజీ చైర్మెన్ నాగేశ్వర్‌రావు మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, సర్పంచ్ అంబటి లతపురుషోత్తం, ఎంపీటీసీ రమేష్, నాయకులు రఫీ, వేణుగోపాల్, రాకేష్, లింగం, శ్రీనివాస్, స్వామి, నాగార్జున్, గంగు, జీవన్‌రెడ్డి, శంకర్, కిరణ్‌లు పాల్గొన్నారు.



# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్, ధర్మారం గ్రామాలలో బిజెపి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా.భోగ శ్రావణి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం కింద 6000 వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.పిఎం కిసాన్ సహాయనిధి ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా యోజనను రాష్ట్రప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.రైతులకు ఎరువులలో సబ్సిడీని కూడా కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోందని,అంతేకాకుండా మహిళలకు తక్కువ వడ్డీ రుణాలు కూడా కలిపిస్తుంది.రాష్ట్రప్రభుత్వం ఇప్పటి వరకు కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం లేదన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా పక్క ఇల్లు,ఇస్తున్నాం మన జగిత్యాలలో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు.ప్రతి ఒక్క మహిళా బిజెపికి ఓటు వేస్తే మన సమస్యలు మనమే తీర్చుకోవచ్చని అన్నారు.కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి,భూత్ అధ్యక్షుడు గోస్కుల మహేష్, గంగాధర్,తిరువతిగౌడ్,దశరథ్ రెడ్డి,పూదరి శ్రీనివాస్,నివేద రావు, నాగభూషణ్, నరేష్, బూత్ అధ్యక్షులు అరిగెల శ్రీకాంత్,అంకం శ్రీనివాస్,శెట్టి రవీంధర్,కొలగాని నరేష్,అంకం గంగరాజం,ఏలేటి భూమన్న,ఎలిగేటి సతీష్, నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులతో కాజిపల్లికి మౌళిక వసతులు కల్పిస్తా

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కాజిపల్లి గ్రామంలో అభివృద్ధికి నిధులు కేటాయించడంలో విఫలం అయ్యారని, సిఎస్ఆర్ నిధులతో కాజిపల్లికి మౌళిక వసతులు కల్పిస్తానని రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ కాజిపల్లి గ్రామంలో సోమారపు సత్యనారాయణ గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తన హయంలో సుమారు రెండు కోట్ల సిఎస్ఆర్ నిధులతో డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయగా, స్థానికులు, పాలకుల నిర్లక్ష్యంతో నిధులను ఇతర ప్రాంతాలకు తరలించారని అన్నారు. కాజిపల్లి గ్రామంలో ప్రజలు తాగునీటి సమస్యతో బాధ పడుతున్నారని తెలిపారు. తాను గెలిస్తే రామగుండం నియోజక వర్గంలో 24గంటల తాగునీటి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు.కాజిపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ఏర్పాటు చేస్తామని అన్నారు. డివిజన్ పరిధిలోని మాతంగి కాలనీ, ప్రగతి నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా అయ్యేలా చేస్తామని అన్నారు. శాంతి నగర్, ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారం నుంచి వస్తున్న వృథా నీటిని శాంతి నగర్ వైపు రాకుండా ఉండేందుకు కరకట్ట నిర్మాణానికి అవసరమైన నిధులను ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యం ద్వారా నిర్మించేం దుకు కృషి చేస్తానని డివిజన్ పరిధిలో ప్రతి సమస్యలపై దృష్టి సారిస్తామని సోమారపు సత్యనారాయణ హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట్ గ్రామంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉప అధ్యక్షులు గుండేటి జితేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మందికిపైగా కాంగ్రెస్‌పార్టీలో చేరినారు.వీరికి ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అంబారిపేట్ ఉపసర్పంచ్ పలికొండ రాజేష్,దర్షణాల నరేష్,యాదగిరి తదితరులు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ సర్పంచ్ మురళిగౌడ్,పాసిగామా సర్పంచ్ బుప్పు తిరుపతి,ఉపసర్పంచ్ సందీప్‌రెడ్డి,జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ గండ్ర శ్రీకాంత్‌రావు,మండల యూత్ అధ్యక్షుడు పుదారి రమేష్,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ మెరుగు నరేష్‌గౌడ్,గెల్లు శ్రీనివాస్,గ్రామశాఖ అధ్యక్షుడు బొరకుంట రాజయ్య,పార్వతిసాయి,రవి అశోక్,ముగల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే కూతురు హార్థిక

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మోతె గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కూతురు హార్థిక,మాజీ సర్పంచ్ రమ, ఎమ్మెల్యే చెల్లెలు రజిత, గ్రామసర్పంచ్ స్వప్న మహిళలు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం నిర్వహించిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండల హస్నాబాద్ గ్రామంలో జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఇంటింటా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,ఎమ్మెల్యే సతీమణి రాధిక.వారి వెంట సర్పంచ్ లక్ష్మణ్,ఎంపిటిసి మల్లారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేష్, ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ వెంకట్‌రావు,వార్డు మెంబర్లు అంజి, నాగరాజు,వెంకట్‌రాజం,నరేంధర్‌రావు,గ్రామశాఖ ఉపాధ్యాక్షుడు లింగారెడ్డి, యువకులు,నాయకులు,మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట కాంగ్రెస్ గ్రామ మహిళా కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం సీతంపేట గ్రామ కాంగ్రెస్ మహిళా కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కాంగ్రెస్ కమిటీ మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. అధ్యక్షురాలుగా బండి శ్రీదేవి, ఉపాధ్యక్షురాలుగా గంగుల స్వప్న, ప్రధాన కార్యదర్శులుగా పులిపాక సునీత, కోడిపుంజుల వినోద, కోశాధికారిగా పులిపాక లక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ సన్మానించారు.

## నేరాలు-దారుణాలు

## అక్రమ మద్యం బాటిళ్ళ పట్టివేత

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మండలంలోని నల్లగొండ శివారులో తిమ్మాపూర్ ఎక్సైజ్ సీ.ఐ జె.ఇంద్రప్రసాద్ ఆద్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది వాహనాలు తనీఖీలు నిర్వహిస్తుండగా నల్లగొండ గ్రామానికి చెందిన మార్క రాములు అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై 24 బాటీళ్ళ మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తుండగా మద్యాన్ని,ద్విచక్రవాహానాన్ని స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ తెలిపారు ఎస్సై సరిత, సిబ్బంది కొండల్ రెడ్డి,సురేష్,రజిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ వార్డుసభ్యుడు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామానికి చెందిన తొమ్మిదో వార్డు సభ్యుడు తెలంగాణ ఉద్యమకారుడు రాచపల్లి సరితదుర్గాప్రసాద్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనమా చేసి మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కవ్వంపల్లి కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి గవ్వ రాజేందర్ రెడ్డి,మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,ఐతమ్ మహేష్ తదితరులు పాల్గోన్నారు.

## భారతీయ జనతాపార్టీకి జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల మల్లేశం రాజీనామా

ఎండపల్లి,ప్రభాతవార్త :



ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యాక్షులు రాజారాంపల్లి ఎంపిటిసి గాజుల మల్లేశం గత 3 సంవత్సరాలు నుండి జిల్లా ఉపాధ్యాక్షులుగా పార్టీలో క్రీయాశీలకంగా పనిచేస్తూ గత కొన్ని రోజులుగా పార్టీ జరుగుతున్న పరినామాలకు తీవ్రంగా మనస్థాపం చెంది బిజెపి పార్టీ,ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా పత్రాన్ని ఆమోదిం చాలని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణరావు కోరారు.

## పూసల సంఘం ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో ఆదివారం జరిగిన పూసల సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న డాక్టర్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్.వెంట తొలిప్రేమ శ్రీనివాస్,చైని సురేంధర, కిషన్,నాగేష్, తిరుమలేష్, తిరుపతి,పుల్లయ్య,నవీన్,తన్నీరు పవన్,దీపక్, సంపత్, అనిల్, పాల్గొన్నారు.

# ఓట్లు అడిగేందుకు వస్తున్న బిఆర్ఎస్ నాయకులను ఓటర్లు ప్రశ్నించాలి

– కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగంప్రవీణ్

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:*

తంగళ్ళపల్లి మండలం భరత్ నగర్‌లో మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం గడప గడప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఇచ్చిన హామీలనే అమలు చేయలే, మళ్లీ బిఆర్ఎస్ నాయకులు ప్రజలను ఓట్లు ఎట్లా అడుగుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలవుతాయని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా బిసిలను మోసం చేసిందని విమర్శించారు. ప్రజలను మోసం చేసేందుకు బిఆర్ఎస్ నాయకులు మరోసారి బయలు దేరారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండా లని సూచించారు. కాంగ్రెస్ గెలిపించాలని, మీ ఓటుతో అధికారం ఇస్తే ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే అమలు చేస్తా మంటూ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ కమిటీ, గ్రామ శాఖ కమిటీ నాయకులు తదితరులున్నారు.






## 15వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని 15వ వార్డులో కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ సంజయ్‌కుమార్ భార్య కల్వకుంట్ల దీప్తి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తుందని, ఈ ఎన్నికల్లో తన భర్తను సంజయ్‌ను గెలిపిస్తే కోరుట్ల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు. ముఖ్యంగా మహిళ సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు తిరిగి అందాలంటే బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, వార్డు కౌన్సిలర్ ఆడెపు కమలమధు, బట్టు రాధిక, కోఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కళ్యాణి, నాయకురాళ్లు గంటేడి నందిత, ఆడెపు శశికల, ఆడెపు భారతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ మున్నూరు కాపు సంఘంలో ప్రచారం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణంలోని శ్రీరామ మున్నూరు కాపు సంఘంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా జువ్వాడి నర్సింగరావును గెలిపించాలని కోరారు. గెలిచిన తక్షణమే మౌళిక సదుపాయాలలో భాగంగా భవన నిర్మాణానికి ఫండ్ రిలీజ్ చేయిస్తామని హామి ఇచ్చారను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, సంఘ అధ్యక్షుడు నీలి శ్రీనివాస్, కసుల గంగారెడ్డి, పట్టణ కిసాన్ అధ్యక్షుడు శ్రీరాముల అమరేందర్, నాయకులు గడ్డం కిరణ్, సుంక రాజేష్, గడ్డం సాయికృష్ణ, శ్రీరాముల గంగాధర్, రమేష్, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. చీ

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపిద్దాం అమరుల ఆకాంక్షలను సాధిద్దాం

నియంత పాలనకు చరమగీతం పాడుదాం....

తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్

*తిప్పర్తి, నవంబర్ 05, ప్రభాతవార్త:*



తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపిద్దాం అంటూ తిప్పర్తి గ్రామపంచాయతీ పరిధిలో చిన్నాయిగూడెంలో గ్రామస్తులతో కలిసి బొడ్రాయి దగ్గర ప్రత్యేక పూజలు చేసిగ్రామంలో గడప గడప ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మెనిఫెస్టో 6 పథకాలను ప్రతి ఒక్కరికి వివరించారు. గ్రామ స్తులను ఉద్దేశించి బద్దం సుదీర్, తిప్పర్తి ఎంపిటిసి 1 పల్లె ఎల్లయ్యలు మాట్లాడుతూ ప్రియ తమ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి నియోజక వర్గంలో కార్మికులకు కర్షకులకు ఉద్యో గులను ఉపాధ్యాయులను పెద్దలను గౌరవిస్తూ పేదలకు ఆప్యాయతను పంచుతూ నిరుద్యో గులను సమస్యలపై గల మెత్తుతూ ఏ ఆపద వచ్చిన నేను ముందున్నాను అనే నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. ఫ్లోరైడ్ సమస్యలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నల్లగొండ ఫ్లోరైడ్ పీడపై నిరసనను దేశవ్యాప్తంగా విని పించిన ఘనత కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. తిరిగి అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ యువకుల బలిదానాలు చలించి మంత్రి పదవిని సైతం వదిలేసి ఆమరణ దీక్షకు దిగిన వ్యక్తి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. నేటి మాహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎస్ఎల్‌బిసి కాలువలతో పాటు డిస్ట్రిబ్యూటర్లు సబ్‌స్టేషన్‌లో నల్లగొండ పట్టణంలో రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి అంతర్గత డ్రైనేజీతో ప్రతి మండలంలో గ్రామాలలో ప్రతి ఊరికి బిటి లింకు రోడ్లతో పాటు రహదారుల రూపకల్పన చేసిన వ్యక్తి కోమటి రెడ్డి అని అన్నారు. అలాంటి వ్యక్తి మనందరం భారీ మెజార్టీ లక్ష్యంగా గెలిపించుకొని అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తామని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో వార్డు మెంబర్ బత్తుల సోమరాజు, నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు చింతకుంట్ల నాగరాజు, తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షులు సతీష్‌గౌడ్, చింతకుంట్లరవి, సాగర్, భైరగోని కృష్ణగౌడ్, చింతకుంట్ల సతీష్, పాండు, సతీష్, వెంకన్న, పల్లె వెంకన్న, మధు, సతీష్, ఆడెపు సైదులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్‌ను గెలుపించాలంటూ ప్రచారం

*కథలాపూర్, ప్రభాతవార్త*



మండలంలోని దుంపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను గెలుపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు వచ్చి కుల సంఘాల వద్ద జిరాక్స్ పేపర్లతో కుల సంఘ సభ్యులను మభ్యపెడుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఏ ఒక్క సంఘం నమ్మే పరిస్థితి లేదని, వేములవాడ నియోజకవర్గంలో ఆది శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 120 మందికి షుగర్ నిర్ధారణ పరీక్షలు




*వేములవాడ, ప్రభాతవార్త:*

వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలో ఆదివారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మారం కుమార్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. దాదాపు 120 మందిని పరీక్షించగా, 13 మందికి షుగర్ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. షుగర్ నిర్ధారణ అయిన వ్యక్తులను డాక్టర్లు చూయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మారం కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే మంచి ఆహారం అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజు నడక, వ్యాయామం ద్వారా అనేక రోగాలను నయం చేసుకోవచ్చని తెలిపారు. మద్యం, మాంసం జోలికి వెళ్లకుండా శాఖాహారమే తినాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు డాక్టర్ నాగ రమేష్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

*కట్టంగూర్, నవంబర్ 5, ప్రభాతవార్త*

మండలంలోని పరడ గ్రామానికి చెందిన వివిధపార్టీల నుంచి ఉపసర్పంచి మాంద్ర బిక్షం ఆధ్వర్యంలో యూత్ నాయకులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి ఎమ్మెల్యే చిరుమర్తి పార్టీ కండువాలను కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల గౌరవాధ్యక్షులు ఎడ్ల పురుషోత్తంరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బుడిగె సత్తయ్య, మాజీ ఎంపిటిసి మంగదుడ్ల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు జీడిపెల్లి ఉపేందర్‌రెడ్డిలు పాల్గొనగా పార్టీలో చేరిన వారిలో సాగర్ల సాయి ,మాంద్ర మల్లేష్, దండంపల్లి శశి, మాంద్ర మహేష్,సాగర్ల ఉపేందర్, మాంద్ర సతీష్, బద్దం సాయి, నిమ్మనగోటి కిషోర్, బొబ్బిలి మల్లేష్, గుండబోయిన సాయి, గుండబోయిన కిరణ్,బద్దం విక్రమ్,మాంద్ర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్

*డిండి, నవంబర్ 5, ప్రభాతవార్త*

గుండ్లపల్లి మండలం వావిల్‌కోల్, బ్రాహ్మనపల్లి గ్రామ పంచాయతీకి చెందిన నాయకులు కార్యకర్తలు దాదాపు 200 వందల కుటుంబాలు బిఆర్ ఎస్ పార్టీనీ వదిలి దేవరకొండ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో డిండి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు, అల్లంపల్లి నర్సింహా, రాఘవేందర్‌రావు, వేమిరెడ్డి వెంకటరెడ్డి, రామ్‌కిరణ్, తుమ్‌శేఖర్‌రెడ్డి, ఎర్వల చంద్రారెడ్డి, దామోదర్‌రావు, వంకేశ్వరం వెంకటయ్య,మూడావత్ లక్ష్మీనాయక్, బద్దేల శ్రీను, గడ్డమీది సాయి కుమార్, చింతపల్లి నరేష్, జాజల రెనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*డిండి, నవంబర్ 5, ప్రభాతవార్త*

డిండి గ్రామానికి చెందిన ముదిరాజ్ కార్యవర్గ సభ్యుడు పోలం కృష్ణయ్య మృతిచెందడంతో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూ. 15వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు పోలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు పోలం లక్ష్మణ్, సాయిబాబా,గుడి రాములు,తవిటి సైదులు, సంఘసభ్యులు నుకం వెంకటేష్, తవిటి మల్లయ్య నుకాం మల్లేష్, పాల్గొన్నారు.

# ప్రజల గుండెల నిండా బిజెపి

## ఈ ఎన్నికల్లో గెలుపు మాదే బిజెపి అభ్యర్థి ఎస్ కుమార్

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారంపల్లి గ్రామంలో ఎస్ఆర్ గార్డెన్‌లో ఎస్ కుమార్ సమావేశంలో మాట్లాడుతూ యువత, విద్యావంతులు,రైతులు,కార్మికులు,కర్షకులు ఇలా అన్ని వర్గాల ప్రజలు బిజెపి పాలన పట్ల,ప్రధాని మోడీ పట్ల నమ్మకంతో ఉన్నారని,ఈ సారి తమ ఓటు ద్వారా తనను దీవించి అసెంబ్లీకి పంపించాలని బిజెపి ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి ఎస్ కుమార్ కోరారు.వెల్గటూర్, ఎండపల్లి మండల బిజెపి కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్ర ఇంచార్జీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బిజెపి ప్రజల గుండెల నిండా నిండిపోయిందని రాష్ట్రంలో బిజెపికి అధికారాన్ని కట్టబెట్టేందుకు రైతులకు ఉచిత ఎరువులు,కిసాన్ యోజన పథకం ద్వారా ఆర్థిక సాయం,నిరుపేదలకు ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్స్,ఆయుష్మాన్ భారత్,ముద్రా యోజన తదితర పథకాలతో పాటు బేటి బచావో–బేటి పడావో సుకన్య సమృద్ధి యోజన పథకాలతో మోడీ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు ఎంతో చేరువయ్యిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి వెల్గటూర్, ఎండపల్లి ఉమ్మడి మండల అధ్యక్షులు గోపతి జనార్ధన్,రావు హన్మంతరావు,మండల కార్యదర్శి జక్కుల శేఖర్,సర్పంచ్ కొమ్ము రాంబాబు,అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం,రాజారాంపల్లి గాజుల ప్రభాకర్,బండారి శంకర్,తాడువాయి శ్రీనివాస్‌రెడ్డి, కొండాపురం తిరుమల, అంజయ్య, సింగతి లింగయ్య,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్ల సమస్యలు పరిష్కరిస్తాం

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జీవన్‌రెడ్డికి మద్దతు ఇస్తున్నామని,జీవన్‌రెడ్డిని గెలిపించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో జగిత్యాల జిల్లా ప్రైవేట్ టీచర్లు సమావేశమై జీవన్‌రెడ్డికి మద్దతు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేట్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని,తమ గోడు జీవన్‌రెడ్డి వెళ్లబోసుకున్నారు. ప్రైవేట్ స్కూల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారికి గుర్తింపు ఇవ్వడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఉద్యోగ భద్రత కరువైందని, ఉచిత వైద్య సేవలు అందడం లేదని,చాలిచాలని వేతనాలతో మా పిల్లల ఫీజులు చెల్లించలేని దుస్థితి.ఆరోగ్య భద్రత ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.ప్రైవేట్ టీచర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ప్రైవేట్ టీచర్లు జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా జీవన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.తెలంగాణరాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని బావిస్తే నిరాశే ఎదురైంది.ప్రైవేట్ టీచర్ల పరిస్థితి దయనీయం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టీచర్లకు ఉచిత వైద్య,విద్యా సదుపాయం కల్పిస్తామని,ప్రైవేట్ టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్‌కు ఈపిఎఫ్ బెనిఫిట్స్ కూడా కల్పించామని హామీ ఇచ్చారు.ప్రైవేట్ టీచర్ల సమస్యలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెడతామని ఈ మేరకు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబుతో ఫోన్లో మాట్లాడారు. కాంగ్రెస్‌కి మద్దతు ఇవ్వాలని ప్రైవేట్ టీచర్ల సమస్యలు పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## ఉమ్మడి జిల్లా పోటీలకు కల్లెడ విద్యార్థిని

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కల్లెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని రేణుశ్రీ అండర్ 14 కోకో విభాగంలో 6 వందల మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనుటకు ఎంపిక అయ్యిందని పిఈటి వెంకటలక్ష్మి తెలియజేశారు.ఎంపికైన విద్యార్థిని,పిఈటిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విమల,సర్పచ్ మహేశ్వర్‌రావు,ఎంపిటిసి పరుశురాం,ఉపాధ్యాయులు అభినందించారు.

## కాంగ్రెస్‌లో చేరిన పొలాస బిజెపి,బిఆర్ఎస్ నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నర్సయ్య.జగిత్యాల రూరల్ మండల పొలాస గ్రామానికి చెందిన బిఆర్ఎస్,బిజెపి నాయకులు కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాబోతుందని ప్రజలందరూ కాంగ్రెస్‌వైపు చూస్తున్నారని నందయ్య అన్నారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమం తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ గాజంగి నందయ్య,ఉపసర్పంచ్ సాహిద్(బాకీ),గ్రామ అధ్యక్షుడు శంకర్,యూత్ అధ్యక్షుడు దర్నేని సురేష్ పాల్గొన్నారు.

## జగిత్యాల పెయింట్స్ షాప్ ఓనర్స్ కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పెయింట్స్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తీగల సూర్యప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా ఎర్ర రంజిత్ కుమారులు ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా తీగల సూర్యప్రసాద్,ఉపాధ్యక్షులుగా భోగ చిన్న గంగాధర్,ప్రధాన కార్యదర్శిగా ఎర్ర రంజిత్ కుమార్,జాయింట్ సెక్రెటరీగా బూసి రాజేంధర్,కోశాధికారిగా గోనెల మహేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏగోలపు సంతోష్‌లు ఎన్నికయ్యారు.అలాగే కార్యవర్గ సభ్యులుగా ఎలుగంటి శ్రీనివాస్,ఏగోలపు శ్రీనివాస్,వొడ్డెపల్లి సాయి చంద్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ సలహాదారుగా గుడికందుల శ్రీనివాస్,సాంబారి శ్రీనివాస్,వూరేడి బాస్కర్‌లను ఎన్నుకున్నారు.అనంతరం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఛాంబర్ ఆఫ్ కామర్స్ జగిత్యాల అధ్యక్షులు కమటాల శ్రీనివాస్ తోపాటు కార్యవర్గం శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# జగిత్యాల వార్త



## కమలాకర్ రావును అభినందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి గ్రామానికి చెందిన కమలాకర్ రావు ఇటీవల నిర్వహించిన పోలీస్ నియామక పరీక్షలలో ఉద్యోగం సాధించగా శాసన సభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలవగా వారిని శాలువాతో సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట జగిత్యాల పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ,జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో 2116 బిందెలతో అభిషేకం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



లోక కళ్యాణార్థం పురస్కరించుకుని స్థానిక పురానిపేట్‌లో గల శివ పంచాయత్ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి 2116 బిందెలతో అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ అరూట్ల పూర్ణచంద్ర చార్యులు, భక్తులు మహేష్,నర్సింగ్, భవాని, నళిని,సురేష్,కొందరు భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా అభిషేకం చేయడం జరిగింది.

## గుట్రాజ్‌పల్లిలో గొర్రెలకు,మేకలకు పిపిఆర్ టీకాలు

జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :

పశువైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి గొర్రెల మేకల పిపిఆర్ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్‌పల్లి గ్రామంలో 2342 గొర్రెలకు 346 మేకలకు టీకాలు వేశారు.గొర్రెల మేకల పెంపకం దారులు జీవాలకు సీజనల్ రోగాలు వ్యాప్తి చెందకుండా పుర్రు రోగం దొబ్బ రోగం సంబంధించిన పిపిఆర్ టీకాలు వేయించుకొని జీవాలను కాపాడుకోవాలని పశువైద్యాధికారులు సూచిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ హిమజ వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్స్ కందుకూరి పూర్ణచందర్ రాజేష్,దైవ వీణ ఆఫీస్ సబార్డినేట్స్ రాజు,అనిత వెంకటమ్మ,సహాయకుడు సంజయ్,గొల్ల కురుమ యాదవ్,గొర్రెల మేకల పెంపకం దారులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

# కాంగ్రెస్ కొనసాగుతున్న భారీ చేరికలు

## -కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

సింగిల్ విండో మాజీ చైర్మెన్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు మల్లాపూర్ మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువ కపి ్ప ఆదివారం పార్టీలోకి ఆహ్వానించారు. కాగా మాల్లాపూర్ మాజీసింగిల్ విండో చైర్మెను మల్లారెడ్డి, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కనకసోమేశ్వర దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలాధ్యక్షుడు కొప్పుల రవీంధర్‌రెడ్డి చేరగా వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈమేరకు జువ్వాడి మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తన పదవికాలం మొత్తం కూడా ప్రజాభివృద్ధికి కాకుండా కేవలం తన కొడుకుకు ఎమ్మెల్యే టికెట్ వచ్చేందు కోసమే ప్రగతి భవన్ చుట్టూ చక్కర్లు కొట్టి ఐదు సం.ల కాలం వెళ్ళదీసాడాని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జువ్వాడి రత్నాకర్‌రావు పశు వైద్య కళాశాల మంజూరు చేయించారాని అందులో సుమారు 500 మంది ఉద్యోగం పొందారాని ఇందులో ముత్యంపేటలో స్వర్గీయ మంత్రి వెంకటేశ్వర్‌రావు నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారాని కానీ ప్రస్తుత ఎమ్మెల్యే అప్పటి కాంగ్రెస్ హాయంలో రత్నాకర్‌రావు మంజూరు చేయించినటువంటి తిరుమల ఇంజనీరింగ్ కళాశాలను ప్రైవేట్ యాజమాన్యంలో నడుపుతూ వ్యాపారం చేస్తూ కోట్ల లాభాలు గడిస్తున్నాడాని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు రూ.100కోట్ల ప్రాజెక్టు తీసుకుని నాసిరకంగా నిర్మించి ఆప్రాజెక్టు కూలిపోవడానికి ప్రధాన కారకుడు అయ్యాడాని ఈ ప్రాజెక్టు కూలిపోవడం వల్ల తెలంగాణాలో ఉన్న ప్రతి పౌరుడికి రూ.3లక్షల 74వేల నష్టం జరిగిందన్నారు. ఈ సమావేశంలో రాఘవపేట గ్రామం నుండి 500 బిఆర్‌ఎస్ కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరగా మండలంలోని చిట్టాపూర్, పాతదాంరాజ్, మల్లాపూర్, కుస్తాపూర్ తదితర గ్రామాల నుండి 600 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుండ్ర శ్రీనివాస్‌రెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి జలపతిరెడ్డి, నారయణరెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మామిడి లక్ష్మారెడ్డి, మరిపెల్లి మల్లయ్య, ముత్యంపేట ఉపసర్పంచ్ మహేష్, మాజీ వైస్ ఎంపిపి రామగౌడ్, కంది బుచ్చిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వండిఅన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటాం

**2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం**

**ఇంటింటా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

సారంగాపూర్,ప్రభాతవార్త :

రైతులకు అండగా నిలుస్తామని,తరుగు లేకుండా తూకం వేస్తామని మాజీ మంత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో 50 మంది యువకులు,మహిళలు కాంగ్రెస్‌పార్టీలో చేరారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రాంత రైతులకు విద్యుత్ భారం కావొద్దని వైస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టారు అని అన్నారు.పరిశ్రమలకు కరెంటు కోత పెట్టి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందజేశామని అన్నారు.ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు కాంగ్రెస్‌కే ఉన్నది.కాంగ్రెస్ పార్టీ తెలంగాణపై 4000 మెగావాట్ల విద్యుత్ కేంద్రం ఉత్పత్తిచేసి ఇచ్చేలా రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్నారు.కల్లం కాడ వద్దు తూకం వేసినామని అన్నారు.తప్పా లేదు తాలు లేదు రవాణా చార్జీలు లేకుండా తూకం వేసినామని అన్నారు.క్వింటాల్‌కు 5 కిలోలు నుండి 10 కిలోలు కోత విధించి ఎకరానికి రూ.2000 నుండి 4000 నష్ట



పోతున్నారని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కోత లేకుండా ధాన్యం తూకం వేస్తామని అన్నారు.ప్రతి క్వింటాళ్‌కు మద్దతు ధర అదనంగా రూ.500 ఇస్తామని అన్నారు.ప్రతి ఎకరంపై 10 వేలు అదనంగా ఆదాయం లబ్ది పొందుతారన్నారు.రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని అన్నారు.రైతుబంధు ఏటా రూ.15000 ఇస్తామని అన్నారు.1 లక్ష 90 వేలు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అన్నారు.కెసిఆర్‌కు రెండు సార్లు అవకాశం ఇస్తే ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చలేదన్నారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలుభర్తీ చేస్తామని అన్నారు.కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వండని జీవన్‌రెడ్డి అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల రాజి౨ ంఢ్డి, లక్ష్మీనారాయణ,నాయకులు,పాల్గొన్నారు.

# సిఎం సభను విజయవంతం చేయండి

## బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త.

ఈ నెల 7న మంథనిలో జరిగే సిఎం కెసిఆర్ భారీ బహిరంగ సభను ముత్తారం మండలంలోని ప్రజలు విజయవంతం చేయాలని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ కోరారు. ముత్తారం మండల కేంద్రంలోని వెంకట లక్ష్మి గార్డెన్స్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని బిఆర్‌ఎస్ అభ్యర్థి, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యంగా మంథనిలో సిఎం కెసిఆర్ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారని, ఈ బహిరంగ సభకు బిఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతోపాటు ముత్తారం మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

### డబ్బులతో బిఆర్‌ఎస్ నేతలను కొనలేరు...

డబ్బులతో బిఆర్‌ఎస్ నేతలను కొనలేరని కాంగ్రెస్ నాయకులు కొనలేరని వారు అన్నారు. కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి రవిలను కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులతో ప్ర లోభాలకు గురి చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. డబ్బులతో నీచ రాజకీయాలు చేసే పద్ధతిని కాంగ్రెస్ నాయకులు మా నుకోవాలని హితవు పలికారు. డబ్బు



సంచులతో ప్రజల వద్ద వస్తున్న నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వారన్నారు. సమావేశంలో మహిళా మండల బిఆర్‌ఎస్ అధ్యక్షురాలు పప్పు స్వరూప, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పప్పు చంద్రమౌళి, బేద సంపత్, నాయకులు పాపారావు, మధూకర్, సతీష్, రాజు తదితరులున్నారు.

# బిఆర్‌ఎస్‌లో చేరిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో 30మంది బిఆర్‌ఎస్ పార్టీలో ఆదివారం చేరారు.ఈ సందర్భంగా బిజెపి బూత్ మెంబర్లు జగ్గుల గంగాధర్, తోకల రంజిత్, మినుముల రమేష్, కాంగ్రెస్ నాయకులు మ్యాదరి మోహన్, లవన్, భూమయ్య, రాజేంధర్, మల్లేష్, ఆశోక్‌లు బిఆర్‌ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు జైపాల్‌రెడ్డి, సర్పంచ్ ధనరేకుల మల్లుసంతోష్, నాయకులు ఎల్లెందుల శ్రీను, రాజేంధర్, నర్స య్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ సర్పంచ్ భాజఫాలో చేరిక

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో భారతీ జనత పార్టీ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి ధర్మపురి అరవింద్ సమాక్షంలో గ్రామ సర్పంచ్ తోట శారదలింగారెడ్డి,పలు వార్డు సభ్యులు ఇతర పార్టీల కార్యకర్తలు 100 మందిపైగా భాజఫాలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి అరవింద్ స్వాగతించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.ఎన్ వెంకట్,రాష్ట్ర నాయకులు నరేందర్‌రెడ్డి,లింగారెడ్డి,మండలాధ్యక్షుడు పంచిరి విజయ్,మండల కార్యదర్శి సంకు నరేంధర్,మండల మోర్చ నాయకులు విఠల రాజేంధర్‌రెడ్డి,యూసుఫ్‌నగర్ సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారాం గౌడ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భాజఫా ఇంటింట ప్రచారం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని అయిలాపూర్ గ్రామంలో,కోరుట్ల పట్టణంలోని రాంనగర్,ముత్యాలవాడ లోని 158,166బూత్‌ల్లో భారతీ జనత పార్టీ ఇంటింట ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా మోడి తెలంగాణ గ్రామ పంచాయతీలకు ఎన్నో కేంద్ర ప్రభుత్వ నిధులను అధించారని అవగాహణ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.ఎన్ వెంకట్,రాష్ట్ర నాయకులు నరేందర్‌రెడ్డి,లింగారెడ్డి,మండలాధ్యక్షుడు పంచిరి విజయ్,యూసుఫ్‌నగర్ సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారాం గౌడ్,బిజెపి అధ్యక్షుడు దాసరి రాజశేఖర్,జిల్లా కార్యదర్శి పీసరి నర్స య్య,బిజెపి,బిజేవైఎం నాయకులు నాయకులు కార్యకర్తలు

# మా మద్ధతు కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కే

వేములవాడ, ప్రభాతవార్త.

మా మద్ధతు, మా ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కేనని వేములవాడ విలీన గ్రామాలైన శాత్రాజుపల్లి మాల సంఘం నాయకులు ఏకగ్రీవ తీర్మాణ చేశారు. ఆదివారం మాల సంక్షేమ సంఘం వేములవాడ 2వ వార్డు (శాత్రాజుపల్లి) మూలే మునేందర్ అధ్యక్షతన సమావేశమై సంఘ సభ్యులందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ చేతి గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. కార్యక్రమంలో నాయకులు చెర్ల రమేష్, పాశం రాజరత్నం, పాశం కిషన్, తంపుల దేవేందర్, తంపుల అంజయ్య, కిషోర్ మూలే, రాగుల రమేష్, దేవ మల్లేశం, చెర్ల సుధీర్, చెర్ల బాలచందర్, రాగుల చంద్రశేఖర్, తంపుల శంకరయ్య, మూల పెద్ద దేవయ్య, తంపుల పుల్లయ్య, దేవ స్వామి, పాశం విఠల్, ఎడ్ల రాజేశం, ఎడ్ల చంద్రయ్య, తంపుల సాయి, పాశం ప్రదీప్, పాశం ప్రణయ్, పాశం ప్రశాంత్, చెర్ల వినీత్, మూలే అజయ్, పాశం ప్రవీణ్, పాశం బన్నీ తదితరులున్నారు.

# కన్పించే అభివృద్ధిపై ఆలోచన చేయండి

**- మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ**

రామగిరి–ప్రభాతవార్త

కన్పించే అభివృద్ధిపై ఆలోచన చేయండి, నాయకులుగా కాదు మీ సేవకులుగా పనిచేస్తాం, ఐదేండ్లకొకసారి ఓట్ల కోసం వచ్చేటోళ్ళను నమ్మొద్దని, కారు గుర్తుకు ఓటేసి పుట్ట మధూకర్ ను అశిర్వదించాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. రామగిరి మండలం సెంటినరీకాలని లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అనేక అభివృద్ధి పనులు చేసిన చరిత్ర పుట్ట మధూకర్ దే అన్నారు. ఆనాడు ఎమ్మెల్యేగా ఈనాడు జెడ్పీచైర్మన్ గా నిరంతరం మంథని ప్రాంత ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేసే ప్రతీ పథకం అందేలా చేశామని ఆమె తెలిపారు. ఒక్కసారి అవకాశం కల్పిస్తే నాయకులుగా కాకుండా మీ సేవకులుగా పనిచేశామని, ప్రతి పేదకుటుంబానికి తమవంతు సాయం అందించామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి తనవంతు సాయం అందించడంతో పాటు తనతల్లీ పేరునా ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించారని గుర్తు చేశారు. మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ బిడ్డల భవిష్యత్ భాద్యతలు తీసుకుం టానని భరోసా ఇస్తున్నారని, అలాంటి నాయకుడిని దూరం చేసుకోవద్దని ఆమె కోరారు. మన ఓట్లతో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రేస్ పాలకులు ఏనాడు మన గురించి పట్టించుకోలేదని, మన ఆకలి, కష్టాలు తీర్చాలనే ఆలోచన చేయలేదని ఆమె విమర్శించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫేస్టో తో పాటు పుట్ట మధు మేనిఫేస్టో ను వివరిస్తూ అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పధకాల ప్రగతిని చూసి ఆశీర్వదించాలి

**కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు కమలాకర్‌రెడ్డి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో గత పదేళ్లుగా అమలు చేస్తున్న పధకాల ప్రగతిని చూసి మంత్రి కెటిఆర్‌కు ఓటేసి భారి మెజార్టీతో అశిర్వదించాలని కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని లింగన్నపేట గ్రామంలో రాష్ట్ర సంక్షేమ పధకాలతో కూడిన టీ షర్ట్ ధరించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇప్పటివరకు చేసిన సంక్షేమ పధకాలను వివరిస్తు ముఖ్యమంత్రి కెసిఆర్ మెనిఫెస్టోను ప్రజలకు అవగాహన కల్పిస్తు ఓట్లను అభ్యర్ధించారు. భారతదేశంలో ఎక్కడ లేనివిధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదర్శవంతమైన పధకాలైన ఫిచన్లు, రైతుబంధు, కల్యాణలక్ష్మి తదితర పధకాలు అమలు చేస్తున్నట్లు ఓటర్లకు వివరించారు. సిరిసిల్ల అభివృద్ధి ప్రధాత కెటిఆర్‌కు ఓట్లేసి భారి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ముఖ్యమంత్రి ప్రకటించిన మెనిఫెస్టోను ఇంటింటా ప్రజలకు అందచేశారు. ప్రచారంలో పలువురు యువకులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల వార్త

## బిసీల వాటా బిసీలకే దక్కాలి

**- అన్ని రాజకీయ పార్టీలు మేనిపేస్టోలో పెట్టాలి**
**- బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః



విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, వ్యాపార రంగాలలో బీసీల వాటా బీసీలకే దక్కాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు. ఆదివారం సిరిసిల్ల బీసీ భవన్‌లో బీసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మేనిపేస్టోలో రాజకీయ పార్టీలు బీసీ సమస్యల గురించి ప్రస్తవించకపోవడం శోచనీయమన్నారు. బీసీ సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిపేస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. తాను బీసీ హక్కుల కోసం పోరాటం చేస్తానని జిల్లాలో బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సిరిసిల్ల పట్టణ ఉపాద్యక్షులుగా కోడం రవీందర్, పట్టణ మీడియా ఇంచార్జిగా కొండ విజయ్ కుమార్, ఎల్లారెడ్డిపేట ప్రధాన కార్యదర్శిగా దీటి బాలయ్య, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శిగా బుచ్చి లింగం సంతోష్ గౌడ్, సిరిసిల్ల పట్టణ 32వ వార్డు అద్యక్షునిగా సామల తిరుపతిలను నియమించినట్లు హన్మాండ్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కంచర్ల రవి గౌడ్, తడక కమలాకర్, సామల తిరుపతి, పుల్లయ్య, తిరుపతి గౌడ్, కోడం రవీందర్, బుచ్చిలింగం, చిందం శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రేస్ లో చేరికలు

రామగిరి–ప్రభాతవార్త



మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన ఎన్ఎస్‌యుఐ నాయకుడు కన్నూరి అనిల్ ఆద్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ యువకులు నక్క శ్రావణ్, రేణికుంట్ల వినయ్, కన్నూరి రాజ్ కుమార్, సుద్దాల అక్షిత్, ఆరెంద రాజు తదితరులు ఆదివారం కాంగ్రేస్ లో చేరారు. కాంగ్రేస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై, శ్రీధర్‌బాబు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. వీరికి ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చారు. మంథనిలో పదేండ్లు గా అభివృద్ధి కుంటు పడిందని, కాబట్టి రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి బారీ మెజారిటితో తమను గెలిపించాలని కోరుతూ, ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్ళీ కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పాటు కు కృషిచేయాలని శ్రీధర్‌బాబు కోరారు.

# యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐటి మంత్రి కెటిఆర్ రాష్ట్రంలో పరిశ్రమల స్ధాపనకు కృషి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యూత్ సభ్యులు కలిసి ఏర్పాటు సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సంరధ్భంగా మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం నిర్వహిస్తున్న యువ సమ్మెళనానికి మండలానికి చెందిన యువకులు భారి సంఖ్యలో తరలివచ్చి యువ సమ్మెళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గివ్ పౌండేషన్ ప్రతినిధి కొండూరి సంకేత్‌రావు, మండల యూత్ అధ్యక్షులు ఎడబోయిన రత్నాకర్‌లతో ఆయా గ్రామాల యూత్ అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరుకున్న ప్రజా ఆశీర్వాద పాదయాత్ర

**- ఇంటింటికి ప్రచార నిర్వహించిన రాణి రుద్రమ**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః



ఎన్నికల ప్రచారంలో బాగంగా సిరిసిల్ల నియోజకవర్గ బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ ప్రచారం నిర్వహించారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని బివైనగర్, సుందరయ్యనగర్, వెంకంపేట, అంబికానగర్, అనంతనగర్ తదితర ప్రాంతాలలో ప్రజా ఆశీర్వాద పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బిజెపి పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఒకసారి బిజెపికి అవకాశం ఇచ్చి గెలిపించాలన్నారు. రాణి రుద్రమ మహిళల వద్దకు వెళ్ళి అప్యాయంగా మాట్లాడుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

# నాగంపేటలో ఉచిత వైద్యశిభిరం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో ఆదివారం మండల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన దాదాపు 120 మందికి వైద్యులచే ఉచితంగా బీపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. బీపి, షుగర్ కాకుండా తీసుకోవల్సిన పలు జాగ్రత్తలు వివరిం చారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు సంతోష్‌రెడ్డి, కోశాధికారి చేపురి కిషన్, సభ్యులు గొల్లపల్లి నాగరాజు, దోమకొండ ఎల్లం, నర్ర మహేష్‌రెడ్డి, ఆరుట్ల బాల్‌రెడ్డి, నారాయణ, శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి కాదు... కోరుకంటి చందర్‌కే షాక్



- ఒక్కరొక్కరుగా దూరమవుతున్న చందర్ పర్సనల్ టీం
- కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సీనియర్స్
- నిన్న పాతపల్లి ఎల్లయ్య... నేడు దీటి బాలరాజు
- కాలుమొక్కి గెలిపించిన మిత్రులకు ఇదేనా పారితోషికం అంటున్నారు
- ఖాళీ అవుతున్న కష్ట కాలంలో అండగా నిలిచిన మిత్రులు
- గోదావరిఖని ప్రాంతంలో చర్చనీయాంశమైన వైనం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఒకప్పుడు కష్ట కాలంలో అండగా నిలిచి గత ఎన్నికలలో మద్దతుగా నిలిచిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాత మిత్రులు ఒక్కరొక్కరుగా దూరం అవుతున్నారు. గత ఎన్నికలలో 2018వ సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకు టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వలేదు చేతిలో డబ్బు లేదు అయినా పర్వాలేదు మేమున్నామని చందర్‌కు మనో ధైర్యమిచ్చి అండగా నిలిచిన అప్పటి సీనియర్ సహచరులు ఆప్త మిత్రులుగా మారిన ఉద్యమకారులు నేడు ఎందుకు దూరమవుతున్నారని గోదావరిఖని ప్రాంతంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు చర్చిస్తున్నారు. ఆ రోజు జరిగిన ఎన్నికల సమయంలో అనారోగ్యం పాలైన ఆయన సతీమణి మృతి చెంది నైరాశ్యంలో ఉన్న మిత్రునికి అండగా నిలిచారు. ప్రజల వద్దకు వెళ్లి, కార్మికుల కాళ్లు మొక్కి చందర్‌కు ఓటు వేసి గెలిపించాలని, మహిళలను, కార్మికులను ప్రాధేయ పడిన మిత్రులు ఈ రోజు వారికి వారే వెళ్లిపోతున్నారా లేక ఎమ్మెల్యేగా తమను అవమానాల పాలు చేస్తే అవమానాలను భరించలేక దూరమవుతున్నారా అని పలువురు ఆరా తీస్తున్నారు. ఆనాడు ఆర్థిక సహాయం తమకు ఉన్నంతలో ఆదుకున్నారు. మృతి చెందిన విజయమ్మ ఆత్మ శాంతించాలని శపథం చేసి కార్మిక వాడలలో విజయమ్మ సంతాప సభలు ఏర్పాటు చేసి మహిళా లోకాన్ని ఐక్యం చేసి కోరుకంటి చందర్ ఎమ్మెల్యేగా గెలుపొందాలని కంకణం కట్టుకొని ఎన్నికల ప్రచారం చేసి, ఫలితాన్ని పొందిన చందర్ మమ్మల్ని అనేక రకాలుగా అవమానాల పాలు చేశారని తీవ్రంగా మదన పడుతున్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందాక గడిచిన ఐదేళ్ల కాలంలో ఎవ్వరినీ పట్టించుకోకుండా వ్యవహరించారని బాధను వ్యక్తం చేస్తున్నారు. అందుకోసం ప్రముఖులు, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, దీటి బాలరాజ్, ఉల్లంగుల రమేష్ మాత్రమే గాకుండా తమకు తోచిన విధంగా వారి వారి ఆర్థిక స్థోమతను బట్టి ఆర్థిక సహాయం చేసిన వారిని కూడా మరిచిపోయారని కూడా కొందరు ఆరోపించారు. కష్ట కాలంలో ఉన్న వారిని కాకుండా అప్పుడు తనకు అనుకూలంగా లేని వారికి అందలం ఎక్కిస్తున్నారని పలువురు బాధను వ్యక్తం చేస్తున్నారు. తీవ్రంగా మనస్థాపం చెందిన తాము శనివారం నాడు తన పాత మిత్రులు అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌ను ఆశ్రయించారు. ఈ ఎన్నికలలో



మక్కాన్‌సింగ్‌కు పూర్తి మద్దతు ఇచ్చి మక్కాన్‌సింగ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరినీ రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దీటి బాలరాజ్, ఉల్లంగుల రమేష్, ప్రభాకర్, క్రిష్ణ స్వామి, కుమార్, ఖాదీర్, టిబిజికెఎస్ యూనియన్ నాయకుడు ఐ.రాజేశం రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, కలిసి పోరాటం చేద్దామని, పూర్వ వైభవం తీసుకొచ్చి, దోపిడీని అరిగడదామని కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక శాసన సభ్యుని పనులు ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. ప్రజలు, విద్యార్థులు, యువకులు, మహిళలు, కార్మికులు బయటకు వచ్చి నన్ను ఆశీర్వదించాలని గెలిపించాలని కోరారు. అలాగే దీటి బాలరాజ్, ఉల్లంగుల రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ, బిసి, ఎస్టీ మైనారిటీలకు పూర్తిగా అన్యాయం జరిగిందని, వారి పాలన నచ్చక ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరానని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీలో చేరామని, రామగుండంలో రాజ్‌ఠాకూర్‌ను గెలిపించుకుంటామని అన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్న వైనం...** ఇది ఇలా ఉండగా, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలోని నాయకులు తాజాగా శనివారం, ఆదివారం నాడు అనేక మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీలోకి వచ్చారు. వచ్చే నాయకులకు రామగుండం నియోజక వర్గ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. మొత్తం మీద రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గాలులు వస్తున్నట్లు పలువురు ప్రముఖులు అంచనాలు వేస్తున్నారు.

## ఆగట్టున ఉంటవా ఎల్లన్న.. ఈగట్టుకొస్తవా

- రంగులు మారుతున్న రాజకీయాలు.. సాయంత్రం ఒక పార్టీ.. తెల్లారే సరికి మరో పార్టీ
- అయోమయంలో ఓటర్లు.. బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన ఎంపిపి మమత

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో ప్రతిష్టాత్మకమైన నియోజకవర్గంగా రాజకీయ పార్టీల చూపులను ఆకర్షిస్తూ, ఉత్కంఠ భరితమైన త్రిముఖ పోటీలో అంతుచిక్కని ఓటర్ల సర్వేలతో.. సతమతమవుతున్న ఈ తరుణంలో గత నాలుగు రోజులుగా హుజురాబాద్ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ, జాతీయ కాంగ్రెస్ పార్టీలలో రంగులు మారుతున్నాయి. సాయంత్రం ఒక పార్టీ రంగు జెండాలో ఉన్న నాయకులు, తెల్లారే సరికి మరో రాజకీయ పార్టీ జెండా కప్పుకుని ఓటర్లకు దర్శనమిస్తుండడంతో నియోజకవర్గ ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక మాజీ మార్కెట్ చైర్మన్, ఒక మాజీ జెడ్పిటిసి, రెండు రోజుల క్రితమే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోగా, 24గంటల వ్యవధిలో ప్రస్తుత అధికార పార్టీ జెడ్పిటిసి బిజెపిలో చేరగా, జమ్మికుంట ఎంపిపి దొడ్డె మమత, లోకసత్తా నియోజకవర్గ ఇంచార్జి గూడురి స్వామిరెడ్డిలతో పాటు ఇల్లందకుంట, కమలాపూర్, హుజురాబాద్, జమ్మికుంట మండలాల నుండి 500మందికి పైగా ఆదివారం కాంగ్రెస్ పార్టీలో కండువాలు కప్పుకోవడంతో నియోజకవర్గంలో రాజకీయాలు పూర్తి స్థాయిలో రంగులు మారుతున్నాయి. గడిచిన 10రోజుల కాలంలో అధికార పార్టీకి చెందిన పలువురు నేతలు 2-3 దఫాలుగా రహస్య సమావేశాలు నిర్వహించి, అధికార పార్టీ నుండి బిజెపి, కాంగ్రెస్ పార్టీలలోకి చేరడానికి సమాలోచనలు చేసినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. అధికార పార్టీకి చెందిన మరికొందరు నేతలు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పడానికి పలువురు సర్పంచులు, కొంత మంది మున్సిపాలిటీలకు చెందిన కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని మరొక ఎంపిపి, కొందరు సింగిల్‌విండో చైర్మన్లు, పలువురు ఎంపిటిసిలు, వంద మందికిపైగా సోషల్ లీడర్స్ పలు రాజకీయ పార్టీలలో చేరడానికి మంతనాలు జరుపుతున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీలోకి పోదామని కొందరు.. బిజెపి పార్టీలోకి పోదామని మరికొందరు.. ఇందులోనే ఉండిపోదామని ఇంకొందరు వాదోప వాదనాలు చేసి, అందరి అభిప్రాయాలు కలవకపోవడంతో ఈ గట్టు నుండి ఆ గట్టుకు వెళ్లిపోవడానికి చేర్చుకునే పార్టీల నుండి పూర్తి స్థాయి భరోసా రాకపోవడంతో ఇంక ఒకటి రెండు రోజులు వేచి చూస్తున్నట్లు తెలుస్తుంది. ఏదిఏమైనప్పటికి హుజురాబాద్ నియోజకవర్గంలో 2021 అక్టోబర్‌లో జరిగిన ఉప ఎన్నిక పుణ్యమా అంటూ హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయాలు అంటేనే, వందల కోట్లు ఉంటేనే రాజకీయాలు చేయాలా..? అన్న భావనలు అన్ని వర్గాల ప్రజలలో చర్చోపచర్చలు



జరుగుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అనాడు టిఆర్ఎస్ పార్టీలో ఉన్న నియోజకవర్గ నాయకులు ఆ పార్టీ పెద్ద లీడర్ బిజెపి పార్టీలో చేరడంతో ఆయన వెంట ఉన్నవారంతా అప్పటి టిఆర్ఎస్ పార్టీలోకి రావడానికి పెద్ద మొత్తంలో సొమ్ములు అప్పగించారన్న పుకార్లు షికార్లు చేసాయి. సొమ్ములు ముట్టాయో లేదో.. అధికార పార్టీ పక్షాన ఉండాలన్న సంకల్ప బలమో.. ఏమో కానీ, అప్పుడైతే అందరు అధికార పార్టీలోకి కప్పులు, తెప్పలుగా చేరినప్పటికి పార్టీ అభ్యర్థిని అందరు గెలిపించలేకపోయారు. నాయకులు మాత్రమే వచ్చారు కానీ, వారి వెంట ఓట్లేసే ప్రజలు ఎవ్వరు రాలేదని చెప్పక తప్పదు. ఈనాడు రేపు జరుగబోతున్న అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న ఈ సమయంలో అధికార బిఆర్ఎస్ పార్టీకి.. ఒకరి వెనుక మరొకరు ఎందుకు జలక్కులిస్తున్నారో.. ? ఎందుకు జంపింగ్ చేస్తున్నారో.. నేతలు వారిని గెలిపించిన ప్రజలకు సమాధానం చెప్పవల్సి ఉంటుంది. నియోజకవర్గ బాగోగుల కోసమా..? ఆ మండల అభివృద్ధి కోసమా..? ఆ గ్రామ అభివృద్ధి కోసమా..? ఆ మున్సిపల్ వార్డు అభివృద్ధి కోసమా..? లేదా ఆ నాయకుల సొంత ఎజెండా ఏమైన ఉందా..? వారి వారి క్షేత్ర పరిధిలో కిందస్థాయిలో వారిని గెలిపించిన ప్రజలకు బలమైన సమాధానం చెప్పి జవాబు దారిగా నిలవడకపోతే... రేపు రానున్న రోజుల్లో ఆయా పార్టీల నేతలకు రాజకీయంగా చాలా కష్టాలు ఎదుర్కొక తప్పదు గాక తప్పదన్న విషయం జగమెరిగిన సత్యాన్ని జంప్ జలానీలు దృష్టిలో పెట్టుకోవాలి. మరి ఈ క్రింది స్థాయి నాయకులుగా చలామణి అవుతున్న నేతలు వారిని నమ్ముకున్న ప్రజల గట్టున ఉంటారో.. లేదా సొంత ఎజెండాగా ఉన్న గట్టున ఉంటారో.. పార్టీ మారుతున్న నాయకులే తెల్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గ ఓటర్ల మనోభావాలను పార్టీలు మారే నాయకులు దృష్టిలో పెట్టుకోవాలని నియోజకవర్గ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఆ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలంటే మూడవసారి కూడ బిఆర్ఎస్ పార్టీనే గెలిపించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం సిరిసిల్ల బిఆర్ఎస్ భవన్‌లో జరిగిన మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమావేశంలో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు కన్న బిడ్డలను జాగ్రత్తగా సాదినట్లు సిఎం కెసిఆర్ రాష్ట్రాన్ని తన కన్న బిడ్డల్లాగా చూసుకుంటున్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో దగా పడ్డ తెలంగాణ ప్రాంతాన్ని ప్రణాళిక బద్ధంగా కార్యచరణ రూపొందించి పక్కాగా అభివృద్ధి బాటలో కెసిఆర్ నడిపిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశంలోని ఏ రాష్ట్రంలో లేవని తెలిపారు. బిఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని వినోద్ కుమార్ కోరారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబాయమ్మ, కార్యదర్శి మంజుల, బిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో ధర్మమే గెలుస్తుంది.. ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** ధర్మాన్ని, న్యాయాన్ని నమ్ముకుని ధర్మం వైపు నిలబడ్డ గడ్డ హుజురాబాద్ గడ్డ అని హుజురాబాద్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున అన్నారు. జమ్మికుంట మండలంలోని నాగారం, నగురం, వావిలాల, పాపక్కపల్లి గ్రామాలలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇప్పటి వరకు 20 సంవత్సరాలుగా ఈటల రాజేందర్ ఎలాంటి వారో మీ అందరికి తెలుసునని మీ బిడ్డగా మీ కళ్ళల్లో , కాళ్ళల్లో మెలిగిన బిడ్డ అని ఆమె అన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆదరించి ఆశీర్వదించి ఏడు సార్లు గెలిపించారని, ఇప్పుడు 8వ సారి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మళ్ళీ మీ ముందుకు వచ్చారని, మీ బిడ్డగా ఆదరించి ఆశీర్వదించి బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నీళ్ళు, నిధులు, నియామకాల పేరు మీద ఏర్పడ్డ బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. కాగా నాగారం గ్రామంలో 50 మంది కార్యకర్తలు బిజెపిలో చేరగా ఈటల జమున వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, బిజెపి నాయకులు ఎండి. షఫీఖాన్, తిరుపతి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు అండగా నిలిచేది బిఆర్ఎస్ పార్టీ, సిఎం కెసిఆర్

- శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తులకు అండగా సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం రామగుండం నియోజక వర్గంలోని ఎన్టీపీసీ లక్ష్మీనర్సింహ గార్డెన్‌లో జరిగిన ముదిరాజ్ మహాసభ ఆత్మీయసమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే ముదిరాజ్ జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. ముదిరాజ్ కుల బాంధవులు అంతా బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# అభివృద్ధిని చూసి ఓటేయండి

**- మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అభివృద్ధిని చూసి ఓటేయాలని, పనిచేసే ప్రభుత్వాన్ని దీవించాలని మీకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని కరీంనగర్, బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం భగత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం, ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అభ్యర్థి గంగుల కమలాకర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. తనను మరోసారి కరీంనగర్ ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని, గతంలో మూడు సార్లు తనకు అవకాశమిస్తే కరీంనగర్‌ను ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. ఈసారి అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేశానని చెప్పారు. ఈసారి అవకాశమిస్తే మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో




నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్‌లు తోటరాములు, ఆకుల నర్మాద నర్సయ్య, కోల సంపత్ రెడ్డి, సంగం నాయకులు అధ్యక్షుడు సంధి అనంతరెడ్డి, జలపతి రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, కనుక రెడ్డి, కృష్ణారెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌లో పోటెత్తిన చేరికలు

**- శాలపల్లి ఉప సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ మండలం ఇందిరానగర్-శాలపల్లి గ్రామానికి చెందిన గ్రామ ఉప సర్పంచ్ మ్యాదద విద్యాసాగర్‌రెడ్డితో పాటు పలువురు వార్డు సభ్యులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్ బాబు సమక్షంలో కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీణవంక మండలానికి చెందిన రెడ్డి ఐక్యవేదిక కోశాధికారి జోన్నసుతుల రాజిరెడ్డి, కళాకారుల సంఘం అధ్యక్షులు విష్ణుదాస్ గోపాలరాజులతో పాటు జమ్మికుంట మండలం ఆబాది జమ్మికుంట నుండి బిఆర్ఎస్ నేతలు శివకృష్ణ ఆర్ఎంపి వైద్యులు శ్రీకాంత్‌తో పాటు ఇల్లందకుంట మండలం లక్ష్మాజీపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ బండి మల్లయ్య, సొసైటి డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డిలతో పాటు కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో బిఆర్ఎస్‌కు చెందిన నేతలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ బాబు సమక్షంలో సీనియర్ నాయకులు యండి అమ్జద్‌పాషా, భిక్షపతి, శంకర్‌లతో పాటు కమలాపూర్ మండలం ఉప్పల్ మేజర్ గ్రామపంచాయితీలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ రావడంతో కాంగ్రెస్‌లో చేరికలు పోటెత్తడం, పండుగ వాతవరణం సంతరించుకుంది. గ్రామానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి వరుణ్ పటేల్, బాలసాని రమేష్, తోటం రవీందర్, దేశిని ఐలయ్య, రాజు, ఓదెలు, వంశీ, మారపల్లి మహేష్ ఆధ్వర్యంలో 500మంది నాయకులు ప్రణవ్ చేతులో మీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇందిరానగర్-శాలపల్లిలో అభ్యర్థి ప్రణవ్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. ఇందిరానగర్ లాంటి దళిత కాలనీలను, మాడల్ కాలనీలుగా తీర్చిదిద్దుతా. ఉప సర్పంచ్ విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ శాలపల్లి -ఇందిరానగర్ కొత్త ఏర్పడ్డ గ్రామపంచాయితీ కావడంతో ఈ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు విద్యాసాగర్‌రెడ్డి ప్రకటించారు. దువ్వాసి స్వరూప మహేందర్, సింగిల్‌విండో డైరెక్టర్ కొమురయ్య పలువురు పాల్గొన్నారు.

# 8వ ఇన్ స్పైర్ జాతీయ స్థాయి విజేత అల్ఫోర్స్ విద్యార్థినికి అరుదైన అవకాశం

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** 8వ జాతీయ ఇన్ స్పైర్ అవార్డుల పోటీల్లో సత్తాచాటి జిల్లా పేరును ఇప్పటికే ఇనుమడింపజేసిన జిల్లా విద్యార్థినికి మరో అరుదైన అవకాశం లభించిందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలకు చెందిన అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల పూర్వ విద్యార్థిని వి.శ్రీహిత నవంబర్ 5 నుండి 11వవ తేదీ వరకు జపాన్ రాజధాని టోక్యో వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించచే సకూర కార్యక్రమంలో పాల్గొనేందుకు కేంద్ర ప్రభుత్వ శాస్త్ర-సాంకేతిక మంత్రిత్వ శాఖ నుండి అందిన ఆహ్వానం అందిందన్నారు. శనివారం రాత్రి జపాన్ రాజధాని టోక్యోకు శ్రీహిత బయలుదేరి వెళ్లినట్లు వి.నరేందర్ రెడ్డి ఆదివారం తెలిపారు. రెండేళ్ల కిందట నిర్వహించిన 8వ జాతీయ ఇన్ స్పైర్ అవార్డుల ప్రదర్శన పోటీలలో జిల్లా నుండి పాల్గొని ఈ విద్యార్థిని తమ ప్రతిభతో రాణించి కేంద్ర శాస్త్ర-సాంకేతిక విభాగం నుండి అవార్డును అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే గతంలో బెంగళూరులో నిర్వహించిన దక్షిణ భారత రాష్ట్రాల వైజ్ఞానిక కార్యక్రమంలో తాను రూపొందించిన పెడల్ పవర్డ్ మల్టీ పర్పస్ మెషిన్(బహుళ ప్రయోజనకర బై సైకిల్) గురించి చక్కగా వివరించి ఎన్ఐఎఫ్ ఇస్రో అనుబంధ అధికారుల చేతుల మీదుగా ల్యాప్ టాప్ బహుమతిగా అందుకున్నట్లు తెలిపారు. మన దేశం నలుమూలల నుండి 8వ, 9వ జాతీయ ఇన్ స్పైర్ అవార్డ్స్ మనక్ పోటీలలో విజేతలైన 53 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటుండగా మన రాష్ట్రం నుండి 6 గురు విద్యార్థులు




ఉన్నారు. శ్రీహిత ఎంపిక పట్ల విద్యార్థినిని ప్రోత్సాహించిన గైడ్ టీచర్‌ను డిఈఓ సిహెచ్‌వియస్ జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యయ బృందం ఈ మేరకు ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో అభినందించారు. పాఠశాల స్థాయి ప్రదర్శన నుంచి చైనా, సైప్రస్, ఉజెబికిస్తాన్, తజెకిస్తాన్, తురికెమెనిస్తాన్ లాంటి దేశాల ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్న ఈ అంతర్జాతీయ స్థాయి వైజ్ఞానిక కార్యక్రమంలో పాల్గొనే అరుదైన అవకాశం మన దేశంటలని గ్రామీణ ప్రాంతంకు చెందిన పాఠశాల విద్యార్థినికి దక్కడం పట్ల అటు విద్యార్థిలోకంలో హర్షం వ్యక్తమవుతోందని పేర్కొన్నారు.

# 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని ఐదేండ్లలో చేసి చూపినం

**చేసిన అభివృద్ధి కండ్ల ముందే ఉంది**

**డబుల్ బెడ్ రూం ఇండ్లలో రికార్డు సృష్టించాము**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల నియోజకవర్గంలో గత పాలకులు 60 ఏండ్లలో చేయని అభివృద్ధిని కేవలం ఐదేండ్లలోనే చేసి చూపామని,జరిగిన అభివృద్ధి కండ్ల ముందే కనబడుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ సమక్షంలో రాయికల్ ఎంపిపి సంధ్యారాణి సురేందర్ నాయక్‌ల ఆధ్వర్యంలో కైరిగూడెం సర్పంచ్ గడిపెల్లి మల్లేశం,10 మంది అనుచరులు తాట్లవాయి గ్రామానికి చెందిన పలువురు నాయకులు,జగిత్యాల పట్టణ ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షులు బొర గల్ల నాగరాజు,ఆధ్వర్యంలో 120 మంది ట్రాలీ యూనియన్ సభ్యులు,జగిత్యాల పట్టణంలోని 3వ వార్డుకు చెందిన పసుపులేటి పుల్లయ్య,ఈశ్వర్‌ల ఆధ్వర్యంలో 10 మంది యువకులు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వీరికి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గులాబీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తొలిసారి గెలిచినప్పటికీ జగిత్యాల పట్టణంలో 4500 డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించామని రూ.500 కోట్లతో జిల్లా కేంద్రంలో 650 పడకల మెడికల్ కళాశాలతో కూడిన ఆసుపత్రి,100 పడకల నూతన



ఆసుపత్రి,సెంట్రల్ లైటింగ్, బీట్ బజార్‌లో అత్యాధునిక హంగులతో సమీకృత మార్కెట్ చల్‌గల్ వ్యవసాయ మార్కెట్,మోతె చెరువు,కండ్లపల్లి చెరువు, చింతకుంట చెరువులను అభివృద్ధి చేశామని,జగిత్యాల పట్టణంలోని ప్రతిరోడ్డును బాగు చేశామన్నారు.అందుబాటు ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దావ సురేష్, డీజిల్ ఆటో యూనియన్ అధ్యక్షులు తొలిప్రేమ శ్రీనివాస్, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పులి నర్సయ్య, ఎనుగుల రాజు, సోమరపు రమేష్,రాగి సాగరశ్రీనివాస్, ఉపసర్పంచ్ ఆకుల మల్లేశం, నాయకులు బియ్యాల వెంకటేశ్వర్‌రావు, ఆర్ఎంపి అంజన్న, బొరగల్ల లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చిన వెంటనే

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలు తథ్యం

**- అడ్డూ అదుపు లేకుండా వీధికో బెల్ట్ షాప్ పెట్టమని ఎవరు అడిగారు,**

**- కాంగ్రెస్‌కు ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అంటున్న పొన్నం ప్రభాకర్**

**చిగురు మామిడి, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు కాంగ్రెస్ హామీలను నెరవేర్చి తీరుతాం అని హుస్నాబాద్ నియోజక వర్గ



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చిగురుమామిడి మండలంలోని ఒగులాపూర్, ముదిమాణిక్యం, గునుకులపల్లె, రామంచ, ముల్కనూర్ గ్రామాల్లో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏం చెబుతుందో అది కచ్చితంగా చేసి తీరుతుందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులు మాత్రమే చెక్కు చెదరకుండా ఉన్నాయని, ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ, కాళేశ్వరం వంటి నిర్మాణాలు ఏ విధంగా ఉన్నాయో యావత్తు తెలంగాణ రాష్ట్రమే చూస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు రవీందర్, రాములు, ప్రవీణ్‌కుమార్, కూతురు రవీందర్‌రెడ్డి, అందె సురేష్, ప్రశాంత్, భారతి, స్వప్న, ఎండీ షాబొద్దీన్, మహిపాల్‌రెడ్డి, రాజు, కుతుబుద్దీన్, నరేష్, ఆదర్శ్, కనుకయ్య, వేణు, రాములు, బాబు, పూదరి వేణుగోపాల్, నాగరాజు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు పొన్నం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కండువాలు కప్పుకున్నారు.

# మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులకు రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తాం

**- రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్**

**వేములవాడ, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులు ఎంతో కష్టపడి విద్యార్థులకు తల్లి లాగా ఆదరించి భోజనాలు పెడుతున్నారని, వారికి అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రణాళిక



సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం వేములవాడ అసెంబ్లీ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు నివాసంలో జరిగిన మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సమావేశంలో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని వినోద్ కుమార్ గుర్తు చేశారు. భూమి లేకుండా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి కెసిఆర్ బీమా ద్వారా జీవితాన్ని ధీమా కల్పించే పథకాన్ని బిఆర్ఎస్ పార్టీ రూపొందించిందని అన్నారు. మేనిఫెస్టోలోని అంశాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ వంట కార్మికులు చేస్తున్న పని చాలా గొప్పదని, పిల్లల ఆకలి తీర్చే తల్లులు మధ్యాహ్న భోజన పంట కార్మికులని అన్నారు. కార్మికుల కష్టాల్లో తన వంతు పాత్ర పోషిస్తానని వారికి హామీ ఇచ్చారు. సమావేశంలో జడ్పి వైస్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి, బిఆర్ఎస్ కార్మిక విభాగం ఇన్‌ఛార్జి రూప్ సింగ్, వంట కార్మికుల సంఘం నాయకులు బాబాయమ్మ, మంజుల తదితరులున్నారు.

# దొడ్డిదారిన వచ్చిన వాడిని కాదు..
## ప్రజలు ఓట్లేస్తే గెలిచిన నాయకుడిని : జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
దొడ్డోదారిన వచ్చిన నాయకుడిని కాదని, ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే గెలిచిన నాయకుడినని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అన్నారు. ఆదివారం జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వైఖరి నచ్చకనే బిఆర్ఎస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లోకి వెళ్ళానని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అన్నారు. డబ్బులకు అమ్ముడు పోయింది ఎవరో ప్రజలకు తెలుసు అని, నేను ప్రజలు ఓట్లేస్తే గెలిచిన వ్యక్తిని, అంతేకాని దొడ్డి దారిన పదవి తెచ్చుకోలేదని ఆయన అన్నారు. పాడి కౌశిక్ రెడ్డి నాపై తప్పుడు ఆరోపణ చేస్తున్నారని, 24 గంటల్లో నిరూపించుకోలేకపోతే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



తెలంగాణ రాష్ట్రం కొరకు ఉద్యమకారులుగా మేము పనిచేశామని, ఆదివారం ఉద్యమకారులకు విలువ లేకుండా ఉద్యమ ద్రోహులు పనిచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, మండల అధ్యక్షులు సంపల్లి సంపత్‌రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన జమ్మికుంట ఎంపిపి, జడ్పిటిసి

**జమ్మికుంట, ప్రభాతవార్త:**
జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశారని మాచనపల్లి మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్ మాట్లాడుతూ.... ఇన్నాళ్ళు మంచివాడైనా కౌశిక్ రెడ్డి ఎలక్షన్ల సమయంలోనే మంచివాడు కాలేకపోయాడా అని ప్రశ్నించారు. మిమ్మల్ని



కుటుంబ వ్యక్తులుగా భావించిన వ్యక్తికి నమ్మకద్రోహం చేశారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేయని వారైతే బయటికి ఎందుకు వెళ్ళారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో వేల మంది విద్యార్థులు జైల్లో ఉన్నారని నీకు పదవి కట్టబెట్టిన వారికి ద్రోహం చేసి తిన్నింటి వాసాలు లెక్కపెట్టినారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సారథి కేసీఆర్ నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి పరిచాడో వాటిని చేసే ప్రజలు బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా హుజురాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని, రాబోయే ఎన్నికల్లో హుజురాబాద్‌లో గులాబీ జెండా ఎగురుతుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు శిక్షణ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న అధ్యక్షతన జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి 30 వార్డులలోని 39 బూత్ లెవల్ అధ్యక్షులకు జమ్మికుంట పట్టణ మండల కో ఆర్డినేటర్ చరణ్ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున సోనియా గాంధీ ప్రవేశపెట్టిన అభయహస్తం 6 గ్యారంటీ కార్డులను గడప గడపకు తీసుకుని వెళ్ళి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఒక్కొక్క గ్యారంటీ కార్డు గురించి వివరంగా వివరించి 39 బూత్ స్థాయి అధ్యక్షులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. కసుబోజుల వెంకన్న మాట్లాడుతూ రేపటి నుండి బూత్ స్థాయి అధ్యక్షులు గడప గడపకు వెళ్ళి ప్రచార కార్యక్రమం మొదలుపెట్టాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రచార సామాగ్రితో పాటు 6 గ్యారంటీ కార్డులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ సలీం పాషా, రాష్ట్ర ఓబిసి కో ఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ ఎస్‌సి సెల్ అధ్యక్షులు గొట్టే ప్రభుదాస్‌లతో పాటు బూత్ లెవల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం పోతి రెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మేడి రవి గౌడ్ (45) గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో బాధ పడుతూ వరంగల్ ఆసుపత్రి చేరి చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందగా గ్రామ సర్పంచ్ పంజాల అనూష సతీష్ గౌడ్ మరణ వార్త ను బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి కుటుంబ పరిస్థితిని వివరించడంతో శవాన్ని గ్రామానికి తీసుకురావడానికి అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేశారు. అదే విధంగా అతిధి బిల్డర్ రాకేష్ రెడ్డికి సమాచారం అందించగా ఆసుపత్రికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపి 10వేలు ఆర్థిక సహాయం అందించారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన మహేందర్ పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఎస్సై మహేష్ ఆదివారం తిరిగి వారికి అప్పగించారు. మూడు నెలల క్రితం పెట్రోల్ బంక్ వద్ద సెల్‌ఫోన్ పడిపోయినట్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఇఐఆర్ వెబ్‌సైట్‌లో సీఈఐఆర్ నమోదు చేసి అతని మొబైల్ లొకేషన్ కనుక్కొని సెల్‌ఫోన్‌ను అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు.




## తేనెటీగల పెంపకం ప్రాధాన్యత పై అవగాహనా సదస్సు



**కమలాపూర్, ప్రభాతవార్త:**
గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవంలో తేనెటీగల పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఎడబ్ల్యూఈసి లో భాగంగా గ్రామసర్పంచ్ పెండ్యాల రవీందర్ రెడ్డి సమక్షంలో ఎస్ఆర్ యూనివర్సిటి వ్యవసాయ విద్యార్థులు కావ్య, ప్రణీత, కీర్తి, శ్రీజ, సాత్విక, సాయిసుధ, శంభునిపల్లి గ్రామ ప్రజలకు తేనెటీగల పెంపకం గురించి, దానికి సంబంధించిన పెట్టుబడి, రాబడి కలిగే లాభాలను వివరించడం జరిగింది. ఇందులో భాగంగా డా. రాథోడ్ లాల్ సింగ్ మాట్లాడుతూ.... తేనెటీగల పెంపకం అనేది తక్కువ పెట్టుబడి, ఎక్కువ రాబడి తో కూడిన వ్యవసాయం అనుబంధ వ్యవస్థ అని, దీని వలన తేనె మాత్రమే కాకుండా అనేక తేనెటీగ సంబంధిత పదార్థాలు రాబట్టుకోవచ్చని, తేనెటీగలు చేసే పరాగ సంపర్కం ద్వారా పంట ఉత్పత్తి కూడా పెంచుకోవచ్చని గ్రామ రైతులకు వారు వివరించారు. విద్యార్థుల ప్రదర్శనను గ్రామ సర్పంచ్ పెండ్యాల రవీందర్ రెడ్డి, గ్రామ పాలకవర్గం, రైతులు ప్రశంసించారు.

## మడిపల్లి చెరువులో చేప పిల్లలను కలిపిన మత్స్యకారులు..



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో మత్స్యకార శాఖఅధికారులు మత్స్యకారులకు అందజేసిన చేప పిల్లలను గ్రామంలోని మూడు చెరువులలో కలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మత్స్యకారులు బండారి కొమురయ్య, బండారి లింగమూర్తి, బంగారి రమేష్, గడప రాజు, ఇట్ల తిరుపతి, కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ఎదుట ముగ్గురి బైండోవర్..

**వీణవంక, ప్రభాతవార్త:**
ఈనెల 30న జరగబోయే శాసన సభ ఎన్నికలలో పాత నేరస్థులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ముందస్తుగా ఆదివారం మండలంలోని మూడు గ్రామాల నుండి ముగ్గురిని మండల తహశీల్దార్ తిరుమల రావు ఎదుట హాజరుపరిచినట్లు ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు.

# మొన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ... నేడు మాజీ ఎంపిపి

- వివిధ గ్రామాల నుంచి సర్పంచ్‌లు
- పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్న ప్రజాప్రతినిధులు
- బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణ రావు ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసి, వివిధ సంఘాల అధ్యక్షులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు హస్తం గూటికి చేరారు. పెద్దపల్లి నియోజక వర్గంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న అధికార పార్టీ ఎమ్మెల్యే దాసరి నియోజక వర్గంలోని ప్రజాప్రినిధులు రోజు రోజుకు కాంగ్రెస్ ఖాతాలో చేరుతుండటంతో కారు పార్టీ ఖాళీ అవుతున్నట్లు పెద్దపల్లి నియోజక వర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున చర్చించుకుంటు న్నారు. పెద్దపల్లి నియోజక వర్గానికి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది మంది పదవీ ఆశించే తరుణంలో సొంత పార్టీకి చెందిన పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి తగిన సముచిత స్థానం దక్కక పోవడంతో నిరాశకు గురై ఇటీవలే బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో బిఎస్‌పి చీఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ సమక్షంలో కండువా కప్పుకున్నారు. ఇది ఇలా ఉండగా బిసి సామాజిక వర్గానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగే రోజుల్లో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తరుచూ వివిధ పనుల్లో సొంత లాభం కోసం తానే అన్ని అన్నట్లుగా తాను చెప్పిందే వేదం అనన్నట్లుగా పెత్తనం చలాయించే వాడని, అదేవిధంగా కాంట్రాక్టు పనుల విషయంలో వారి ఇరువురి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా వ్యవహారం ఉండేదని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. వీరితోపాటు మరికొంత మంది తాజా, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో ఆదివారం వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వీరిలో పెద్దపల్లి మాజీ ఎంపిపి సందవేని సునీత రాజేందర్ యాదవ్, ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకం దార్ల సహకార యూనియన్ అధ్యక్షులు తమ్మెడవేని ఓదెలు యాదవ్, జూలపల్లి సర్పంచ్ దారవేని నర్సింహ యాదవ్, మూలసాల సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎలగందుల శంకరయ్య, రాఘవాపూర్ గ్రామ సర్పంచ్ ఆదేపు వెంకటేశం, భోజన్నపేట సర్పంచ్ మేకల మల్లేశం యాదవ్, నిమ్మనపల్లి సర్పంచ్ పెరిక రిషిత రాజేందర్, రాఘవాపూర్ ఎంపిటిసి తోట శ్రీనివాస్, ఉప సర్పంచ్ కుంట రేవతి లింగమూర్తి, బాలరాజుపల్లి ఉప సర్పంచ్ అడువాల తిరుపతి, వడ్కాపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి కొట్టే రాజన్న, కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఎలబోతారం భాగ్యలక్ష్మి శంకర్, సుద్దాల మాజీ సర్పంచ్ కొమ్ము సంపత్ యాదవ్, బోంపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి గుర్రాల వీరేశంతోపాటు ఎలిచచాల జ్యోతి ఆంజనేయులు, తాడిశెట్టి కవిత దేవేందర్, అడప శంకరమ్మ దామోదర్, కుమ్మరి లక్ష్మి తిరుమల్, కలవేని సతీష్, గుండ కుమార్, ఆకుల సంపత్, కొమ్ము వినోద్, చాటకొళ్ల సతీష్, అర్కుటి సతీష్, చాటకొల్ల అశోక్, కొండ సుధాకర్, కల్వల రామస్వామి, సిలుముల సంజీవ్, బుదారపు అభిలాష్, కొండపత్రి మధు, కొలిపాక శ్రీనాథ్ తదితరులు పార్టీలో చేరారు. దీంతో కారు పార్టీ ఖాళీ అయినట్లేనని నియోజక వర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు.

# గౌడ కులస్తులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

గౌడ కులస్తులకు అండగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తుందని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం మార్కండేయకాలనీ బృందావన్ గార్డెన్స్‌లో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గౌడ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానాన్ని కల్పిస్తుందని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో గౌడ కులస్తులు కోరిన విధంగా 28 గ్రామాల్లో కల్లు మండవాల వద్ద షెడ్ల నిర్మాణానికి రాబోయే కాలంలో ఏర్పాటు చేస్తానని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు ఐదెకరాల భూమిని కేటాయించేందుకు ఎన్నికల తరువాత సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి భూమి మంజూరు అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ కులాలను, కుల సంఘాలను పట్టించు కోలేదని అన్నారు. తెలంగాణ ఏర్పాటు తరువాత సకల కులాల సంక్షేమం జరుగుతుందని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రామగుండం ఎన్నికల ఇన్‌ఛార్జి నారదాసు లక్ష్మణ్ రావు, గౌడ కుల సంఘం నాయకులు కోట రవి గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్, తోడేటి శంకర్ గౌడ్, పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.



# తెలంగాణను అవినీతిమయంగా మార్చిన కెసిఆర్ సర్కారు

- ఇక రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే
- మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు
- కాంగ్రెస్‌లో 100 మంది చేరిక

ముత్తారం, ప్రభాతవార్త.



కెసిఆర్ సర్కారు తెలంగాణను అవినీతి మయంగా మార్చిందని ఎఐసిసి కార్యదర్శి, కాంగ్రెస్ తెలంగాణ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండలం సీతంపేట సర్పంచ్ పులిపాక నగేష్ ఆధ్వర్యంలో 100 మంది యువకులు, మహిళలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ చేశారు. ఆదివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నీళ్లు, నిధులు, నియమకాలు పేరుతో తెలంగాణను సర్వం దోచుకుం టున్నారని, బంగారు తెలంగాణ అంటూ ఆయన కుటుంబాన్ని మాత్రమే బంగారమయం చేసుకోని, రాష్ట్ర ప్రజలను మాత్రం గాలికి వదిలేశారని అన్నారు. కెసిఆర్ పాలనతో తెలంగాణ ప్రజలు విసిగి పోయి ఉన్నారని, కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, ఇక రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మద్దెల రాజయ్య, మాజీ జడ్పిటిసి నాగినేని జగ న్మోహన్ రావు, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, నాయకులు మామిడి వినోద్, చెలుకల జితేందర్

# బిఆర్ఎస్‌లో చేరిన గుంజపడుగు బిజెపి పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తిరుపతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షుడు తూర్పటి తిరుపతి ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# పెద్దపల్లి వార్త

## ఘన సన్మానం

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి తిరుపతిని 17వ డివిజన్ ఇన్‌ఛార్జి అనుము రాములు, డివిజన్ అధ్యక్షులు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి హాజరై యాదగిరి తిరుపతికి శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, దేవునిపల్లి చక్రపాణి, మెరుగు రాజేశం, నరెడ్ల మహేష్, ఊదరి నరేష్, అశోక్, మార్క రాజు, రాకేష్, అనిత, రాజబాబు, కుమార్, రమేష్ తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ బాలసాని స్వప్న తిరుపతి గౌడ్ బిఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఆదివారం 49వ డివిజన్ కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఆయన వారికి కండువా కపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిక

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు శ్రీమల్ల తిరుమల్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో ఆయన పార్టీలో చేరగా, ఆయనకు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, నాయకులు ఐలి భాస్కర్, రవీందర్, శ్రీనివాస్, లింగారావు తదితరులున్నారు.



# బీఎస్పీ అధికారంలోకి రాగానే యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు

**- సిఎం కెసిఆర్ దోచుకున్న 300 ఎకరాల ఫాంహౌస్ భూములను పేదలకు పంచి పెడుతాం**
**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉషను భారీ మెజారిటీతో గెలిపించాలి**
**- బీఎస్పీ చీఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్**



పెద్దపల్లి, ప్రభాతవార్త.

బీఎస్పీ అధికారంలోకి రాగానే యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని బీఎస్పీ చీఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 64వేల కోట్ల రూపాయల మిగులు బాటు ఉన్న తెలంగాణను నేడు సిఎం కెసిఆర్ ఐదు లక్షల 40వేల కోట్ల రూపాయలు తెలంగాణలో పుట్టబోయే ప్రతి బిడ్డ మీద అప్పుల భారం మోపాడని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. అదేవిధంగా ఎర్రబెల్లిలో దోచుకున్న 300 ఎకరాల ఫాం హౌస్ భూమిని పేదల ప్రజలకు పంచి పెడుతానని అన్నారు. ఎర్రవెల్లి నుంచి చర్లపల్లి జైలుకు పంపే దాకా బహుజన్ సమాజ్ పార్టీ నిద్రపోదని, సిఎం కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులనుద్దేశించి మండిపడ్డారు. దేశంలో 99శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ బిసిలు రాజకీయాలకు బహుజనులు దూరంగా ఉంచుతున్నారని అన్నారు. కేవలం ఒక్క శాతం ఉన్న అగ్రవర్ణ ప్రజల వద్దే దేశ సంపద ఉన్నదని ఆర్ఎస్‌పి అన్నారు. అంతేగాకుండా కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టలను మెగా కృష్ణా రెడ్డికి వేల కోట్ల రూపాయల కమీషన్‌కు అప్పజెప్పారని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ రోజు దాసరి ఉష పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మాతా శిశు ఆసుపత్రి సిబ్బంది పని తీరుపై, అలాగే రైతుల పక్షాన న్యాయం కోసం రోడ్డెక్కి ఉద్యమం చేశారని గుర్తు చేశారు. స్పందించకుంటే పెద్దపల్లి నియోజక వర్గంలో ఎంతో మంది తల్లుల కడుపు కోతకు గురయ్యేవారని అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గ ప్రజల బాగోక దాసరి ఉష అనేక ఉద్యమాలు చేస్తుంటే ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి పోలీసులచే ఐఐటి ఖారగ్‌పూర్‌లో చదుకున్న ఉషపై రెండు అక్రమ కేసులు పెట్టించారని ఆయన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిపై మండిపడ్డారు. ఇప్పటికైనా పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలు ఎమ్మెల్యే అవినీతి పాలనను అంతం చేసి, దాసరి ఉషను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈర్ల కొమురయ్య, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, కౌన్సెలర్ బొంకూరి భాగ్యలక్ష్మి, సన్నీ, రాజమహంత, కృష్ణ, మొలుగూరి శేఖర్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంతెన వెంకటేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంతెన వెంకటేష్ నియామకం అయ్యారు. ఈ మేరకు స్థానిక మార్కండేయకాలనీలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంతెన వెంకటస్వామిని నియమిస్తూ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదివారం నియామకపు ఉత్తర్వులు అందజేశారు. నియమకానికి సహకరించిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబుకు, పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, నాయకులు బొంతల రాజేష్, సుతారి లక్ష్మణ్ బాబు, మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్, నాయకులు కాల్వ లింగస్వామి, ఎం.రవికుమార్, ఇతర ముఖ్య నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.

# అభివృద్ధి చేయమంటే.. ఎమ్మెల్యే చందర్ అవినీతి చేశారు

**- బిఆర్ఎస్‌ను దించితేనే రామగుండం అభివృద్ధి**
**- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజలకు లాభం జరుగుతుంది**
**- గాంధీనగర్ సభలో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండంను అభివృద్ధి చేయమంటే... మన ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అవినీతి చేశారని, ఆయనను గద్దె దించితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని బొంద పెట్టడానికి ప్రజలు నిర్ణయం తీసుకున్నారని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. గోదావరిఖని గాంధీ నగర్‌లో జరిగిన చేరికల సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గాంధీ నగర్‌లోని 41వ డివిజన్‌లో ఆయా కాలనీలకు చెందిన దాదాపు 200 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 41వ డివిజన్‌లో సలిగొమ్ముల రాణి, దాముక పవన్, పుయ్యాల సతీష్, అవేద పర్వీన్, ఎండి.జాని, జమీల్, కొయ్యడ రమేష్, కృష్ణవేణి, మొయ్య మహేష్ తదితరుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపలి ఎల్లయ్య యాదవ్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, ముస్తాఫా, గట్ల రమేష్, బెంద్రం రాజిరెడ్డి తదితరులు, నాయకులు పాల్గొన్నారు.

# స్థిర, చర ఆస్తుల వివరాలు బహిరంగ సభలో ప్రజలకు వివరించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల స్థిర, చర ఆస్తుల వివరాలు బహిరంగ సభలలో ప్రజలకు వివరించాలని యునైటెడ్ ఫోరం ఫర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కన్వీనర్ ఎస్.వెంకటేవ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో పారదర్శకత అధికారులలో జవాబుదారీ తనం కోసం సమాచార హక్కు చట్టం 2005 సంవత్సరంలో తీసుకు వచ్చి సుమారు 18 సంవత్సరాల కాలంగా అమలు చేసే విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీఐ నిబంధనలు నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వాలు కాలం గడుపుతూ చివరకు చివరకు ఏ ఒక్క కమీషనర్‌ను కూడా నియమించలేదని, కాబట్టి తెలంగాణలో సమాచార హక్కు చట్టం 2005 అమలుపై తెలంగాణలోని అధికారంలో ఉన్న పార్టీతోపాటు ప్రధాన పార్టీలు ఈ ఎన్నికలలో పోటీ చేస్తున అభ్యర్థులు, వారి వారి యొక్క అభిప్రాయాన్ని స్పష్టంగా ఇప్పటికైనా బహిరంగ సభలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలు బహిరంగ సభలలో ప్రజలకు స్థిర, చర ఆస్తుల వివరాలు తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు.

# పలు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

సారంగాపూర్,ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామానికి చెందిన 30 మంది యువకులు తిప్పన్నపేట్ గ్రామ బిఆర్ఎస్ యువ నాయకులు యోహాన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆకర్షితులై పార్టీలో చేరారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.అలాగే బీర్‌పూర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ చైర్మన్ నెరెల్ల సుమన్ ఆధ్వర్యంలో కెసిఆర్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో దావ సురేష్,ఏనుగుల రాజు,రంగు మహేష్,కవేటి నవీన్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# ఓడిపోయినా పారిపోలేదు

**చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం**

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలం నల్లగొండ,తిప్పయపల్లి, శ్రీరాములపల్లి, నమిలికొండ,కుర్మపల్లి గ్రామాల్లో చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఓటమి చవిచూసిన నియోజకవర్గాన్ని మర్చిపోలేదని ఎక్కడ సమస్య ఉన్న ప్రజల పక్షం నిలబడి పోరాడుతూ వస్తున్నా నన్ను సాదుకున్న చంపుకున్నా చొప్పదండి నియోజకవర్గ ప్రజల చేతుల్లో నా జీవితం ఆధారపడి ఉందన్నారు.అందరికీ అవకాశం ఇచ్చారు.నాకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు.అని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాష్ట్రంలో రోల్‌మాడల్‌గా చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా అని మాటిచ్చారు.రెండు సార్లు గెలిచినా నాయకులు తమ సొంత అభివృద్ధి తప్ప నియోజకవర్గంలో సమస్యల పైన ఏనాడు చర్యలు తీసుకోలేదని కొడిమ్యాల మండలం కేవలం ఇద్దరి ఆ నాయకులను దాటి ఎమ్మెల్యేను కలిసే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గోగురి మహిపాల్ రెడ్డి,మండల అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు మల్లికార్జున్ రెడ్డి,మంద శ్రీనివాస్‌గౌడ్, బండ భాస్కర్‌రెడ్డి,భూషణ్‌రెడ్డి,సర్పంచ్ మ్యాకల లతమల్లేశం,ఉపసర్పంచ్లు ధర్మేందర్,బాపురెడ్డి,మాజీ ఉపసర్పంచ్ గడ్డం జీవన్‌రెడ్డి,ఎంపిటిసి జామల్పూరి రాజేశ్వరి,గట్ల మల్లారెడ్డి,ప్యాక్స్ వైస్ చైర్మన్ రమేష్,నర్సయ్య,బెత్తెపు రాజేంధర్,కిరణ్,బొక్కెన కిషన్,గంగాధర సత్యం,శ్రీనివాస్‌రెడ్డి,మాజీ సర్పంచ్లు పిడుగు ప్రభాకర్‌రెడ్డి,డబ్బు లక్ష్మారెడ్డి, గడ్డం చంద్రమోహన్‌రెడ్డి, సునీల్‌రెడ్డి,రాఘవరెడ్డి, రాజమల్లు, హన్మండ్లు, బొక్కెన స్వామి,మధుసూధన్‌రెడ్డి,కరుణాకర్,గడ్డం గంగయ్య,టి అంజాగౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్,గాజుల అజయ్, సాయి,కళ్యాణ్,మునీంధర్‌రెడ్డి,విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికలతో జోష్...

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన వివిద పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు జి.వి.రామకృష్ణా రావు ఆద్వర్యంలో లప్లీ యూత్ అద్యక్షులు కొలిపాక మధుసూదన్,సభ్యులు కొలిపాక అనిల్,సంపత్,చిరంజివి,సంతోష్,శశికాంత్,తిరుపతి,రాజు,కె.రాజు.డి.రాజు, బీనపల్లి శ్రీనివాస్,మహేష్,మార్క నవీన్,స్వామీ చేరగా వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసమయి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అద్యక్షులు రావుల రమేష్,రాష్ట్ర నాయకలు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్,సదయ్య,ఎలుక అంజనేయులు,జగదీష్,కిరణ్,వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెవైఎం నాయకులు మూకుమ్మడి రాజీనామా






– బిజెపిలో సరైన గౌరవం లేదంటూ ఆవేదన వ్యక్తం

– బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నరిసింగ రావు సమక్షంలో బిఆర్ఎస్ గూటికి చేరిన బిజెవైఎం నాయకులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం బిజెవైఎం నాయకులు బిజెపి పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు బిజెవైఎం మండల అధ్యక్షులు కోలా ఆంజనేయులు తోపాటు మరో 16 మంది నాయకులు, కార్యకర్తలు బిజెపి పార్టీ పదవులకు, సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి ప్రకటించారు. ఈ సందర్భంగా బిజెవైఎం మండల అధ్యక్షుడు కోలా ఆంజనేయులు మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆదేశాల మేరకు పార్టీలో చురుకుగా పని చేశానని అన్నారు. ఈ క్రమంలో నాపై ఎన్నో కేసులు అయినా భరించానని అన్నారు. పార్టీలో జిల్లా, మండల స్థాయి నాయకులు మాపై వివక్ష చూపుతూ చులకన చేయడం వల్ల పార్టీ నుంచి వీడుతున్నట్లు ప్రకటించారు. బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికులకు కాకుండా స్థానికేతరులకు కేటాయించడం భావ్యం కాదని అన్నారు. సిరిసిల్లలోకి బిజెపి పారాచూట్ లీడర్‌ను తీసుకు వచ్చి కేవలం రెడ్డి సామాజిక వర్గానికే ప్రాధాన్యత ఇవ్వడం కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణలో భాగంగా సారంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగ రావు, మండల బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో తన అనుచరులతో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర గెలుపునకు కృషి చేస్తామని పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు వెల్లడించారు. అనంతరం గ్రామంలోని యాదవ, రజక, శాలివాహన కుల సంఘాలు బిఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, ఎంపిపి పడగల మానస, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఎంపిటిసి గుగ్గిల్ల లావణ్య, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మధు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వేణుగోపాల్ రావు, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు వేణుగోపాల రావు, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు అవదూత మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు మహేష్, బండి జగన్‌లతోపాటు పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు బీమానాతిని ప్రకాష్, పిట్టల సాయికుమార్, రాధా వినయ్ కుమార్, కార్యదర్శి వివ, అభిషేక్, స్వామి, రంజిత్, సాగర్, అరుణ్, వికాస్, చందు, సురేష్, నితిన్, పవన్ తదితరులున్నారు.

# అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇండ్లు వచ్చేలా కృషి

– బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబానికైనా ఇళ్లు లేదనే మాట వినబడకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి గృహలక్ష్మి పథకం లేదా డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకుంటానని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు హామీ ఇచ్చారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో 16, 18 వార్డు ప్రజలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో జడ్పి చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి, మున్సిపల్‌చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి రాజులతో కలిసి చల్మెడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి అహర్నిషలు కృషి చేస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని, ప్రజల శ్రేయస్సు కోరి దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆసరా పెన్షన్లు, బిడి కార్మికులకు పెన్షన్లు, గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం వంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘతన బిఆర్ఎస్‌కే దక్కుతుందని, అందుకే రాబోయే రోజుల్లో సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలంటే మళ్లీ ఒకసారి బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకు రావాలని, మూడోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. తనకు వేములవాడ ప్రజలు ఒక్క



అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, కౌన్సెలర్లు కొండ శ్రీలత, కొండ పావని నరసయ్య, మారం కుమార్, సిరిగిరి చందు, యాచమనేని శ్రీనివాస రావు, నిమ్మశెట్టి విజయ్, ఎంపిపి బండ మల్లేశం యాదవ్, నాయకులు కొండ కనకయ్య, గోపు బాలరాజు, గజ్జెల రమేష్, ముద్రకోల వెంకటేశం, గూడూరి మధు, హైమద్ పాషా, బాబు, మహమ్మద్ అక్రం, సంజీవ్, కొండ శేఖర్ తదితరులున్నారు.

## కెటిఆర్‌కు లక్ష మెజారిటీ రావాలి

– బిఆర్ఎస్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలి

– సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.** తంగళ్ళపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఆదివారం గడప గడపకు తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని అన్నారు. సిరిసిల్ల నియోజక వర్గం నుంచి కెటిఆర్‌కు లక్షకు పైగా మెజారిటీ ఇవ్వాలని ప్రజలను కోరారు. బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారం చేపడుతుందని, కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎప్పుడు బిఆర్ఎస్‌కు అండగా ఉంటారని తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన మైనారిటీ నాయకులు బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపి, కారు గుర్తుకు ఓటు వేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూసపల్లి సరస్వతీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పుర్మాని రామలింగారెడ్డి, మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, ఫ్యాక్స్ డైరెక్టర్ విజయేందర్ రెడ్డి, సర్పంచ్ స్రవంతి భాస్కర్, నాయకులు రామచంద్రం, చక్రపాణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



## బలహీన వర్గాల అభ్యర్థి ఆదికి అవకాశం ఇవ్వాలి

– జడ్పిటిసి నాగం కుమార్

**చందుర్తి, ప్రభాతవార్త.** బడుగు, బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలంలోని ఎన్గల్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతపంటి రామస్వామితో కలిసి ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి నాగం కుమార్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. బిసి నాయకునిగా ఈ ప్రాంతంలో అందరి కష్ట సుఖాలలో పాల్పంచుకునే ప్రజల మనిషిగా పేరు ఉన్న బడుగు, బలహీన వర్గాల బిడ్డను గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొద్దుపొడువు లింగారెడ్డి, అంచ రాంరెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, గసిగంటి ప్రభాకర్, ఎనగంటి శంకర్, బొజ్జ మల్లేశం, బీమరాజు కనకరాజు, పసుల ప్రణయ్, ఏలియా, లింగయ్య, నర్సయ్య, శ్రీనివాస్, చౌదరి, హనుమండ్లు, గ్రామ యువకులున్నారు.



# వేములవాడ వార్త

## బండపల్లిలో చల్మెడ కూతురు ప్రచారం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు కూతురు నిహారిక ఆదివారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మహిళలు ఆమెకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొండ లక్ష్మణ్, లింగంపల్లి బాబు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మునీందర్ రెడ్డి, మల్యాల గంగ నర్సయ్య తదితరులున్నారు.

## తెలంగాణ జర్నలిస్టు సమాజ సంక్షేమం కోసం టియుడబ్ల్యూజె కట్టుబడి ఉంది

– ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా

వేములవాడ, ప్రభాతవార్త.




తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జర్నలిస్టు సమాజ సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తుందని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా అనన్నారు. వేములవాడ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలోని టియుడబ్ల్యూహెచ్ 143 తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇప్పటి వరకు సుమారు 12 కోట్ల రూపాయలకు పైగా కార్యక్రమాలు నిర్వహించిందని అన్నారు. వివిధ కారణాల చేత మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు పెన్షన్ సౌకర్యం కల్పించి, దేశంలో ఆదర్శవంతంగా నిలిచామని అన్నారు. యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న అల్లం నారాయణ సేవలు అభినందనీయమని కొనియాడారు. వేములవాడ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొలిపాక నర్సయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ బలోపేతం కోసం సభ్యుల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తానని సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి లాయక్ పాషాను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యవర్గం సభ్యులకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తాహేర్ పాషా, సంఘం ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆయచితుల జితేందర్ రావులతోపాటు కార్యవర్గం, సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ దిగజారుడు రాజకీయాలను ప్రజలు నమ్మరు

## మంథని ఎంపిపి కొండ శంకర్

మంథని - ప్రభాతవార్త

ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలు అవుతామని భావించి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుపైన కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మిరవి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని మంథని ఎంపిపి కొండ శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కమాన్‌పూర్ ఎంపిపిని కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఎవరూ ఆహ్వానించలేదని కాంగ్రెస్ పార్టీలోని వచ్చే వారందరు స్వచ్ఛందంగా చేరుతున్నారని అన్నారు. కమాన్‌పూర్ ఎంపిపిని కాంగ్రెస్ పార్టీలోకి రావటానికి ప్రలోభాలకు ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు, శ్రీనుబాబు గురిచేశాడని చెప్పటం అబద్దమని కమాన్‌పూర్ ఎంపిపి ప్రలోభాలకు గురిచేయాల్సిన అవసరం తమ నాయకులకు లేదన్నారు. కమాన్‌పూర్ ఎంపిపి ఆరోపించిన ప్రసాద్‌రెడ్డి అనే వ్యక్తి బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు సన్నిహితుడని 2010నుండి 2022 వరకు 12 సంవత్సరాలుగా అత్యంత సన్నిహితంగా ఉన్నారన్నారు. ప్రసాద్‌రెడ్డి పుట్ట మదుకు బినామిగా ఉన్నవిషయం నిజం కాదా ఫాంహౌజ్ భూములు ప్రసాద్‌రెడ్డి పేరుతో ఉన్నని నిజం కాదా అని వారు పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బిఆర్ఎస్ ప్రజాప్రతినిదులు, నాయకులు పార్టీని వీడిపోతున్నారని బిఆర్ఎస్ నాయకులు ఓటమి భయంతో ఏం చేయాలో తెలియని స్థితిలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ అదిష్టానం అడిగే ప్రశ్నలకు జవాబులు లేక తమ నాయకుడు శ్రీధర్‌బాబును బదనాం చేయటానికి పుట్ట మదు బినామి ప్రసాద్‌రెడ్డితో కమాన్‌పూర్ ఎంపిపి నాటకం ఆడుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రసాద్‌రెడ్డికి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబుకు శ్రీనుబాబుకు ఏలాంటి సంబంధం లేదని బిఆర్ఎస్ పార్టీ చిల్లర రాజకీయాలు దిగజారుడు రాజకీయాలకు స్వస్తి చెప్పాలని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగరావు, వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆజీంఖాన్, పోతారం సర్పంచ్ జాగరి స్వప్నసదానందం, సిరిపురం ఎంపిటిసి గుమ్మడి సత్యవతి రాజయ్య, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి

### ఎగ్లాస్‌పూర్ సర్పంచ్ కొత్త రాజిరెడ్డి

సైదాపూర్, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి జరిగిందని, మరల గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ఎగ్లాస్‌పూర్ సర్పంచ్ కొత్త రాజిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సర్పంచ్ కొత్త రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో చేసిన అభివృద్ధిని, అమలు చేసిన ప్రభుత్వ పథకాలను వివరిస్తూ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. హుస్నాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన అభివృద్ధి చెందుతుందని అన్నారు. డోర్ టు డోర్ ప్రచారంలో గ్రామ అధ్యక్షులు కుంకట సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆసరి స్వామి, యూత్ ప్రెసిడెంట్ మహేందర్, మాజీ సర్పంచ్ చిక్కుల్ల సంపత్, శ్రీకాంత్, హరీష్, సాయి, పవన్, శంకర్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటం ఉధృతం చేయడమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి

గోదావరిఖని, ప్రభాతవార్త.




ప్రజా సమస్యలపై పోరాటం ఉధృతం చేయడమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు, ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని యు.రాములు స్మారక స్థూపం వద్ద జరిగిన అమరవీరుల వర్ధంతి సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా విద్యార్థులను, నిరుద్యోగులను, మహిళలను, కార్మికులను, రైతులను మోసం చేసిన పార్టీలను నిలదీయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, పార్టీ జిల్లా నాయకులు జిందం రాంప్రసాద్, ఆడేపు శంకర్, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరి వైకుంఠం, ఇనుగాల రాజేశ్వర్, తిగుట్ల రాములు, కలువల రాయమల్లు, ఎం.వాసుదేవా రెడ్డి, కొయ్యడ శంకర్, తూళ్ల శంకర్, లచ్చయ్య, సారయ్య, రాజయ్య తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓదెల మండలం రూప్ నారాయణ పేట గ్రామంలో బిజెపి పార్టీకి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు అరెల్లి సమ్మయ్య గౌడ్ పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహార్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నస్పూరి రామస్వామి, దేవేందర్ రావు, శ్యామ్‌రావు, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి పోటీలో 5గురు విద్యార్థులు అర్హత పొందడం

ఓదెల, ప్రభాత వార్త:



జాతీయ స్థాయి పోటీలో 5గురు విద్యార్థులు అర్హత పొందడం మండలానికి గర్వకారణం అని ఎంఈవో ఆరెపల్లి రాజయ్య పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అథ్లెటిక్స్ పోటీల్లో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలోని దాసరి పద్మ హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయదుందుబి మోగించారు. గోవాలో జరగబోయే జాతీయ స్థాయి క్రీడలకు అర్హత సాధించిన 5గురు విద్యార్థులు ముద్దమల్ల అజయ్ గోల్ మెడల్, రాయిల్ల కళ్యాణి గోల్డ్ మెడల్, రాయిళ్ళ బాలరాజు గోల్డ్ మెడల్, ఎస్. మణిచరణ్ తేజ గోల్డ్ మెడల్, గుంటి కావ్య గోల్డ్ మెడల్ లు సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఒకే పాఠశాలకు 5 విభాగాలలో 5 గోల్డ్ మెడల్స్ రావడం అది మన పాఠశాలకు రావడం ఎంతో గర్వకారణమని, కష్టపడి సాధన చేసిన విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు, నా వెన్నంటి సహకరించిన ప్రధానోపాధ్యాయులు రమేష్, తోటి ఉపాధ్యాయ బృందానికి, గ్రామం నుండి ప్రోత్సాహం అందించిన సర్పంచ్ కోట దామోదర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ ముత్యాల సందీప్, దాసరి పద్మ హన్మయ్య, ఫౌండేషన్ వారికి, పిటి విష్ణుకు ప్రత్యేక దన్యవాదములు తెలిపారు. అదే విధంగా ఓదెల మండలానికి గర్వకారణం తెచ్చిపెట్టిన కనగర్తి దాసరి పద్మ హన్మయ్య జిల్లా పరిషత్ లో చదివిన 5గురు విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగే క్రీడలకు అర్హత పొందిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ పిటి విష్ణుకు శుభాకాంక్షలను ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, సర్పంచ్ కోట దామోదర్ రెడ్డి, హెచ్ఎం ఎర్ర రమేష్, తదితర ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు.

# ధర్మపురి వార్త

## మంథనిలో ఘనంగా ముగిసిన వేదవిద్వాన్ మహాసభ

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలో గత 5రోజుల పాటు జరిగిన వేద విద్వాన్ 23వ మహాసభ ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ సభలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాలనుండి అనేక మంది వేద పండితులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వేద విద్యార్థులచే వేద స్వస్తి శుక్ల యజుర్వేద హవన పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సార్వజనిక సభలో ధర్మపురి పీఠాధిపతులు శ్రీ సచ్చిదానంద సరస్వతిస్వామి మాట్లాడుతూ వేదం ఈశ్వరుని యెక్క స్వరూపమని వేద విద్యను అభ్యసించినట్లయితే ఈశ్వరుని కరుణకటాక్షాలలు ఎల్లవేళల లభిస్తాయన్నారు. వేదగడ్డగా ప్రసిద్దిగాంచిన మంథని పట్టణంలో ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించటాన్ని ఆయన ప్రశంసించారు దేశంలో వేద విద్య వ్యాప్తి చేయటానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. వేదవిద్యార్థులు కాకుండా ప్రతి ఒక్క బ్రాహ్మణుడు ప్రతినిత్యం సంధ్యావందనం సరైన కాలంలో చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ సాయినాథ శర్మ, బ్రహ్మానంద శర్మ, డాక్టర్ కందుకూరి సుబ్రమణ్యం శ్రీకార్యం శ్రీకంచి కామకోటి పీఠం నుండి బ్రహ్మశ్రీ చల్లా విశ్వనాథశర్మ, గట్టు నారాయణ గురూజీ, హరిబాబు, శశిభూషణ్‌కాచే, దుద్దిళ్ల మారుతి, గణపతి తదితరులు పాల్గొన్నారు. ముగింపు సభ సందర్బంగా వేద సన్మానసభ ఫౌండేషన్ హైదరాబాద్ వారిచే జయపత్రిక సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## బీఆర్ఎస్‌తోనే తండాల అభివృద్ధి

### జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం

రుద్రంగి ప్రభతవార్త :

బీఆర్ఎస్‌తోనే తండాల అభివృది జరుగుతుందని జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలోని కొచ్చగుట్టతండాలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ తండాలను గ్రామపంచాయతీలగా చేసిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. గిరిజనుల చిరకాల కల అయిన పోడు భూముల సమస్యను పరిష్కరించి పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ హయంలో ప్రతి ఇంటికి రైతు బంధు, రైతు బీమా, ఫించన్లు వంటి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమైవుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. బంగారు తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ ఆహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, కొమురె శంకర్, కేసీరెడ్డి నర్సరెడ్డి, చెప్యాల గణేష్, దయ్యాల కమలాకర్, మాడిశెట్టి ఆనందం, బాబా, బండారి నర్సయ్య, దయ్యాల నారాయణ, తలారి నర్సయ్య, కాదాసు లక్ష్మణ్, ఉప్పులూటి గణేష్, అల్లూరి లచ్చిరెడ్డి, గెంటె ప్రశాంత్ సింగారపు గంగారెడ్డి, మోహన్‌లతో పాటు తండా నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న వలసల జోరు

## కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న వలసల జోరు

మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలోని వివిధ గ్రామాల నుండి ఆదివారం ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎస్ఎల్‌బి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో నాగారం గ్రామం నుండి బూడిద లింగయ్య,ధర్మారం గ్రామం నుండి సర్వేష్, గోగుల రాజిరెడ్డి, ఎక్లాస్‌పూర్ గ్రామం నుండి దండి సమ్మయ్య,వీరితో పాటు ఆరెండ, వెంకటాపూర్ గ్రామాల నుండి దాదాపు 500మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా ముత్తారం మండలం సీతంపల్లి గ్రామ సర్పంచ్ పులిపాక నగేష్, వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గం ఇంఛార్జీ మామిడి వినోద్, రామగిరి మండలంలోని వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు, మహదేవపూర్ మండలం అన్నారం గ్రామం నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంథని మండలం చిల్లపల్లి, దుబ్బపల్లి, గ్రామాల నుండి 20మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీలో చేరినవారికి స్వాగతం పలుకుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అంకితభావంతో కృషిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మంథని ఎంపిపి కొండ శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అయిలి ప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, పేరవేన లింగయ్యయాదవ్, దొడ్డ బాలాజీ, నాగినేని జగన్‌మోహన్‌రావు, మద్దెల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిజెపి అభ్యర్థి సునీల్‌రెడ్డి నామినేషన్ దాఖలు

## హాజరుకానున్న జాతీయ కార్యదర్శి బండి సంజయ్

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా చందుపట్ల సునీల్‌రెడ్డి పేరు ఖరారు కావటంతో నియోజకవర్గంలోని బిజెపి శ్రేణులు నూతనోత్సాహంతో ఉన్నారు. ఈనేపథ్యంలో నేడు సోమవారం సునీల్‌రెడ్డి నామివేషన్ వేయనుండటంతో భారీస్థాయిల బిజెపి కార్యకర్తలు హాజరుకానున్నారు. చందుపట్ల సునీల్‌రెడ్డికి బిజెపి టికెట్ రావటం వెనుక ప్రధాన పాత్ర పోషించిన కరీంనగర్ ఎంపి బండి సంజయ్ ఈ నామినేషన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బండి సంజయ్ మంథనికి నామినేషన్ కార్యక్రమానికి హాజరుకానుండటంతో నియోజకవర్గంలోని బిజెపి అభిమానులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరుకానున్నట్లు సమాచారం. చంద్రుపట్ల సునీల్‌రెడ్డికి బిజెపి టికెట్ రావటం కొంత ఆలస్యం కావటంతో బిజెపి శ్రేణుల్లో కొంత



నిరుత్సాహం ఏర్పడింది. ఒక దశలో టికెట్ వచ్చే పరిస్థితి లేదని ప్రచారం సాగింది. ఈ ఉత్కంఠ పరిస్థితుల్లో సునీల్‌రెడ్డికి పార్టీ అదిష్టానం టికెట్ కేటాయించటంతో పార్టీ కార్యకర్తల్లో తిరిగి నూతనోత్సాహం వెల్లివిరిసింది. ఈ నేఫథ్యంలో సునీల్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని పార్టీ శావిస్తుంది. నేడు నామినేషన్ కార్యక్రమానికి భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయటానికి బిజెపి నాయకులు తగిన ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ సారి మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బిజెపి పార్టీ జెండా ఎగురవేస్తామని బిజెపి శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరుతున్న వలసలు

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీనుండి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పట్టణంలోని రాజగృహాలో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదు వారికి పార్టీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో మల్హర్ మండలం పెద్దతూండ్ల గ్రామం నుండి కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల రవిందర్‌తో పాటు 100 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా ముత్తారం మండల మాజీ వైస్ ఎంపిపి శ్రీమల్ల తిరుమల్, కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన చీర్ల బాపురెడ్డి, మంథని మండలంలోని గుంజపడుగు గ్రామంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెంఇన యూత్ కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన



వారందరికి స్వాగతం పలికారు. అనంతరం బిఆర్ఎస్ అభ్యర్తి పుట్ట మదు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ట్రస్టు ద్వార చేస్తున్న సేవాకార్యక్రమాలను వివరించాలని బిఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్

# పేదవర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నర్సింగారావు

మంథని రూరల్ - ప్రభాతవార్త

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలవారికి అన్నివిధాలుగా న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందరికి న్యాయం జరుగుతుందని జిల్లా క కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగారావు అన్నారు. ఆదివారం మండలంలోని గుంజపడుగు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాల గురించి ఇంటింటికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ పథకాల్లో మహాలక్ష్మి పథకం ద్వార ప్రతి మహిళకు రూ.2,500, రైతు భరోసా పథకం ద్వార ప్రతిరైతుకు రూ.15వేలు కౌలు రైతుకు రూ.12వేలు పెట్టుబడి సాయం,గృహజ్యోతి పథకం ద్వార ప్రతి ఇంటికి 200యూనిట్ల విదు ్యత్ ఉచితంగా అందిస్తుందని,ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఇంటినిర్మాణానికి రూ. 5లక్షలు, యువవికాసం కింద ప్రతివిద్యార్థికి రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, చేయూతకింద రూ.4వేలు పెన్షన్



అందించనుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వందరోజుల లోపు 6గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవా ్వలనని ఆయన కోరారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబును అధికమోజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, బిసిసెల్ అధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పర్శవేన మోహన్‌యాదవ్, ఎరుకల ప్రవీణ్, మహిళా నాయకులు నామని సుగుణ, మాదేసి పద్మ,హుస్సేనిబీ, ఊదరి శంకర్, ఓదెలుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## పెంచికల్‌పేట్‌లో ఇంటింటికి గులాబి జెండా

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట్ గ్రామంలో ఇంటింటికి గులాబిజెండా కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలపార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి పథకాలు అదేవిధంగా మంథని నియోజకవర్గంలో జడ్పీచైర్మన్ పుట్ట మధు చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరించారు. ఈనెల 7న మంథనిలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద యాత్ర బహిరంగ సభకు ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరవుతున్నారని దీనిని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, నాయకులు ఎద్దు రాజయ్య,గొడిసెల సంపత్, సతీష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షునిగా రాయలింగు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండల బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షునిగా సిద్దపల్లి గ్రామానికి చెందిన నామని రాజలింగును బిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నియామాక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా రాయలింగు మాట్లాడుతూ తనకు మండల ఉపాధ ్యక్ష పదవి అప్పగించినందుకు జడ్పీ చైర్మన్ పుట్ట మదు, మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌అభ్యర్థి పుట్ట మధు గెలుపు కోసం కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నీలం సరిత, తాటికొండ శంకర్, ఎంపిటిసి బోనాల వెంకటస్వామి, పొన్నం రాజేశ్వరి, గుర్రం లక్ష్మిమల్లు గుర్రం కవిత తదితరులు పాల్గొన్నారు.

## రచ్చపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆదివారం మాజీ సర ్పంచ్ జనగామ రత్నదీప నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంథని పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి ఏఐసిసి కార ్యదర్శి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు గెలుపుకోసం కృషిచేస్తామన్నారు.



# బీసీలందరూ మోడీ సభకు తరలిరండి

- బీసీ ద్రోహుల పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను తరిమేయండి
- బీసీలను అవమానించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు క్షమాపణ చెప్పాలి
- ఎంపీ బండి సంజయ్ కుమార్




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆదివారం కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కేసీఆర్ కుటుంబ ఆస్తులు జప్తు చేస్తామని ప్రకటించారు. కమీషన్ల పేరుతో దోచుకున్న సొమ్మునంతా వసూలు చేస్తామన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిన విషయంపై వాస్తవ నివేదిక ఇచ్చిన కేంద్ర బృందంపై కేటీఆర్ అవాకులు పేలుతున్న విమర్శించారు. రేవంత్ రెడ్డిని చూస్తే జాలేస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం కానీయొద్దని ముస్లిం పెద్దలంతా కలిసి రాహుల్ గాంధీని కలిశారని, అందుకు ఆయన సైతం అంగీకరించినట్లు తనకు సమాచారం ఉందన్నారు. ఎల్లుండి జరిగే ప్రధాని మోడీ సభకు భారీ ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. సోమవారం 11 గంటలకు కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు తెలిపిన బండి సంజయ్ ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈనెల 7న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే బీసీల ఆత్మగౌరవ సభకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సభకు పెద్ద ఎత్తున తరలివావాలని, ముఖ్యంగా బలహీనవర్గాల ప్రజలంతా భారీ ఎత్తున హాజరు కావాలని కోరారు. అన్ని కుల సంఘాలు స్వచ్ఛందంగా తరలిరావాలని వేడుకుంటున్న అని అన్నారు. బీసీలు వచ్చే ఎన్నికల్లో బీజేపీకి మద్దతు పలకాలని కోరారు. బీసీని సీఎం చేస్తామని బీజేపీ ప్రకటిస్తే కూడా మద్దతు తెలపకుండా విమర్శించడం సిగ్గుమాలిన చర్య అని, ఆ రెండు పార్టీలను బంగాళాఖాతంలో కలిపేయాలని బీసీలను కోరారు. కరీంనగర్‌లో ఏ సర్వే చూసినా బండి సంజయ్ గెలవడం ఖాయమని చెబుతున్నాయని, గంగుల కమలాకర్ ఓడిపోవడం ఖాయమన తెలిందని, అందుకే కేసీఆర్ ఆయనకు బి.ఫాం ఇవ్వకుండా చాలా రోజులు జాప్యం చేశారని, అన్ని వర్గాల ప్రజల కోసం, ప్రభుత్వ అవినీతిపై బండి సంజయ్ రాజీలేని పోరాటం చేస్తున్నారని కరీంనగర్ ప్రజలు అనుకుంటున్నారని, ప్రశ్నించే గొంతుకు మద్దతిచ్చి గెలిపించాలనుకుంటున్నారని అన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## నేడు వేములవాడలో మంత్రి కేటీఆర్ పర్యటన



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణంలో నేడు రాష్ట్ర పురపాలక ఐటి శాఖ మంత్రి కేటీఆర్ పర్యటించనున్నారు. పట్టణంలోని శాత్రాజుపల్లి రోడ్డులో గల ఐబిపి గోదాం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడనున్నారు. బహిరంగ సభ ప్రాంతంలో ఏర్పాట్లను బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు ఆదివారం పరిశీలించారు. ఈ సభకు నియోజక వర్గంలోని దాదాపు 15వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కేటీఆర్ సభకు ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని చల్మెడ కోరారు. సభా ఏర్పాట్లను పార్టీ నాయకులు మాధవి రాజు, కౌన్సిలర్లు గూడూరు మధు, నిమ్మశెట్టి విజయ్ తదితరులు చూసుకుంటున్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

మొదటి పేజీ తరువాయి..



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ప్రజల మనస్సు నిండ, కడుపు నిండా వచ్చే నవ్వులే రాష్ట్ర ముఖ్యమంత్రికి దీవెనలని అన్నారు. అన్ని అవయవాలు పనిచేసిన వక్రబుద్ధితో ఉన్నవారే అసలైన దివ్యాంగులని, ఎటువవంటి కల్మషం లేకపోయిన విధిశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారు దైవసమానులని, వారు సమాజంలో చులకన భావానికి గురికాకుండా నగౌరవంతో బతకాలని దివ్యాంగులను అక్కున చేర్చుకుని 4016 దివ్యాంగుల ఫించన్ అందిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే దివ్యాంగులకు 6017 ఫించను అందజేస్తుందని వెల్లడించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 6433 మంది దివ్యాంగులకు పెన్షన్ 4016 చొప్పున అందజేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సంపద పెరిగిందని, పెరిగిన సంపదను పేదలకు పంచాలని లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు పరుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ అధికారంలోకి వస్తే పథకాలను ఎత్తేస్తారని, కాంగ్రెస్, బీజేపీ ఢిల్లీ పార్టీలు అని, బీఆర్ఎస్ మన ఇంటి పార్టీ అని అన్నారు. దొంగలకు సద్ది మెయ్యొద్దని, ఢిల్లీ ఆంధ్రోళ్ళ చేతుల్లో తెలంగాణను పెట్టొద్దని విజ్ఞప్తి చేసారు. ఈ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి, కేసీఆర్‌ను గెలిపించుకోవాలని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చేది లేదు పోయేది లేదని, మతాలు, కులాల పేరిట బీజేపీ విభజన చేస్తే, కర్ణాటకలో అమలు కాని హామీలను గుప్పిస్తూ కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని అన్నారు. గంగులకు ఓటు వేస్తే సీఎం కేసీఆర్‌కు వేసినట్టేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్ పాల్గొన్నారు.

## ఐఆర్ఎస్ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్,అదనపు కలెక్టర్లు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర శాసన సభ ఎన్నికల సందర్భంగా జగిత్యాల జిల్లాకు కేటాయించబడిన ఎన్నికల వ్యయ పరిశీలకులు ఐఆర్ఎస్ అధికారి షీల్ ఆశీష్ జిల్లా ఎన్నికల అధికారిణి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,ఆర్డీవో నరసింహ మూర్తిలు పరిశీలకులను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,తదితరులు ఉన్నారు.

# ఆకస్మికంగా తనిఖీ చేపట్టిన ఎన్నికల పరిశీలకులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్నికల టీమ్‌ల పనితీరును ఎన్నికల వ్యయ పరిశీలకులు షీల్ ఆశీష్ జిల్లాలో ఆకస్మికంగా పరిశీలించారు. ఆదివారం రోజున దర్మపురి,బుగ్గారం మండలంలోని చిన్నాపూర్, గొల్లపల్లి, జగిత్యాలలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, వియస్‌టి టీమ్‌లను ఎన్నికల వ్యయ పరిశీలకులు పరిశీలించారు. అలాగే పట్టణంలోని పలు పార్టీల ప్రచార వాహనాల అనుమతి పత్రాలను ఆయన పరిశీలించారు.



## సింగిల్ విండో ఆధ్వర్యంలో 12 వరి ధాన్య కొనుగోలు ప్రారంభం

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల వ్యాప్తంగా సింగిల్ విండో ఆధ్వర్యంలో 12 గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్ని ఆదివారం రోజున ప్రారంభించినట్లు సీఈఓ కాటం నర్సయ్య తెలిపారు. వీరు మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలకు సమీపంలో ఏర్పాటు చేసిన ధాన్య కొనుగోలు కేంద్రాల్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చే ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ఏ గ్రేడ్ ధర క్వింటాలుకు రూ:2203, కనీస మద్దతు ధర రూ: 2183 నిర్ణయించినట్లు వారు తెలిపారు. దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు లబ్ది పొందాలని సీఈఓ కాటం నర్సయ్య రైతులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో కేంద్రాల నిర్వాహకులు, రైతులు, హమాలీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తనిఖీలలో జప్తు చేసిన కోటి 44లక్షల 16వేల 660 రూపాయల్లో కోటి ఒక లక్ష 66వేల 860 రూపాయలు విడుదల

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 44లక్షల 16వేల 660 రూపాయలలో సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ కోటి ఒక లక్షా 66వేల 860 రూపాయలను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించినందున 42లక్షల 49వేల 800 రూపాయల నగదు విడుదల చేయలేదని, రామగుండంలో జప్తు చేసిన 40లక్షల రూపాయలను ఐటి అధికారులకు బదిలీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 81 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటి వరకు 1206 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని, జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.